SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 312



విజయవాడ, గురువారం 17-2-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

అనుకూల పరిస్థితులేర్పడితే చైనాతో చర్చలకు భారత్ సిద్ధం

దేశ శ్రేయస్సును ప్రధానంగా చూడక తప్పదని ప్రధాని ఇందిర ప్రకటన

ఉత్తరసరిహద్దులలో చైనా అతిక్రమణచర్యలపై లోక్‌సభలో రక్షణమంత్రి శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 :

చర్చలకు అనువైన పరిస్థితులు ఏర్పడినప్పుడు, చైనాతోగాని, మరే యితర దేశంతో నైనాగాని సంభాషణలు జరపడానికి భారత్ సిద్ధంగావున్నదని ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోక్ సభలో ప్రకటించారు.

"ఇలాంటిచర్చలుజరిపే సందర్భంలో భారత్ ప్రయోజనాల పరిరక్షణ గురించి మొదట మనం ఆలోచించాలి. ఎట్టిపరిస్థితిలోను మన విధానాన్ని మార్చుకొనవలసివచ్చే పద్ధతిలో రాజీకి మనం సిద్ధపడం" అని ఆమె స్పష్టం చేశారు.

ఉత్తర సరిహద్దులలోని పరిస్థితిపై రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఒక ప్రకటన చేసిన తర్వాత సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ, పై విషయాలను పేర్కొన్నారు.

భారత్—చైనాల మధ్య తిరిగి చర్చలు జరిగేందుకు కొలంబోరాజ్యాలు కొత్తగా [illegible] చేయడం ఆనందకరమైనదని ఆమె చెప్పారు.

అంతకుముందు శ్రీ చవాన్ మాట్లాడుతూ, గత డిసెంబర్, జనవరి నెలలో చైనీయులు 27 సార్లు భారతభూభాగాన్ని ఉల్లంఘించారని, అందులో లడక్‌లో 19 సార్లు, నీఫాలో నాలుగుసార్లు, సిక్కింలో మూడుసార్లు, ఉత్తరప్రదేశ్‌లో ఒకసారి ఈ ఉల్లంఘనలు జరిగాయని తెలిపారు.

ఈ ప్రాంతాలన్నింటిలోను స్వల్పవ్యవధి తర్వాత చైనీయులు ఉపసంహరించుకొన్నారని, ఫిబ్రవరికి సంబంధించినంతవరకు, ఇంతవరకు ఎలాంటి ఉల్లంఘనలు జరుగలేదని ఆయన చెప్పారు.

"వాస్తవ లక్ష్మీ రేఖకు" ఈవల వున్న భారతభూభాగంలో అతిక్రమణలు జరపడంతోపాటు చైనీయులు తమవైపుగల 20 కిలోమీటర్ల విస్తృతిక మండలంలోనూ, తగినంత పరిమాణంలో సేనలను మోహరింపజేసి వుంచారని ఆయన అన్నారు.

చైనీయులు గతపిడి టిబెట్‌లో తమ పై నికలలన్ని పెంచారని, ఆదనపు దళాలను అక్కడకు తరలించడం జరిగిందని, సరిక యాంగ్ — కస్మింగ్ విమాన స్థావరాలను మెరుగుపరిచారని ఆయన వివరించారు.

శ్రీ హిరేన్‌ముఖర్జీ అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ, భారత భూభాగంలో చైనా అతిక్రమణ గురించి కొలంబో రాజ్యాలకు తెలియజేస్తున్నామన్నారు.

శ్రీ హేమ్‌బారువా మాట్లాడుతూ, కొలంబో ప్రతిపాదనలను భారత్ పూర్తిగా ఆమోదించినదని, చైనా తిరస్కరించినదని అన్నారు.

ఈ ప్రతిపాదనలను చైనా ఆమోదించనిదే చర్చలు జరగవని నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రిగార్లు పేర్కొన్నారని, చైనా యిప్పుడు నిస్సైనికమండలాన్ని కూడా ఉల్లంఘించినదని, కాని తాము చైనాతో చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నామని ప్రధాన మంత్రి అంటున్నారని ఆయన తెలిపారు.

"ఈ చర్చలు ప్రతిపది ఏమిటి ? శ్రీమతిగాంధి తండ్రిగారితోపాటు ఇదివరకటి ప్రధానమంత్రులు యిచ్చిన హామీలను యిప్పటి ప్రధాని విస్మరించదలిచారా ?" అని ఆయన అడుగగా, "లేదు! లేదండి" అని శ్రీమతిగాంధి జవాబిచ్చారు.

చర్చలకు అనువైన పరిస్థితి ఏర్పడితేనే చర్చలు జరపడానికి మనం సిద్ధపడగలమని తాను చెప్పానని ఆమె వివరీకరించారు.

పరిపాడ్దుల రక్షణ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి తెలియచేసే విషయంలో పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘాన్ని విశ్వసనీయంగా పరిగణించాలన్న ఆవశ్యకతను సూచనను శ్రీ చవాన్ సమ్మతించారు. సరిహద్దు పాడుగునా రోడ్ల నిర్మాణం అధికంగా జరిగిందనీ, వసతి నిర్మాణాలు, బంకర్లు కూడ సరిహద్దులకు చేరువలో నిర్మించటం జరిగిందనీ శ్రీ చవాన్ తెలియజేశారు. శ్రీ చవాన్ ముందుగా సిద్ధంచేసికొన్న ప్రకటనలో పై విధంగా తెలియజేశారు. చైనా వారి నిరవధ పత్రాలు ధోణి యింకా, తీవ్రంగానే ఉన్నదని శ్రీ చవాన్ అన్నారు.

కాశ్మీర్ లో సేనల తగ్గింపు

1949 నాటి స్థాయికి :

భారత్, పాకిస్థాన్ సమ్మతి

రావల్పిండి, ఫిబ్రవరి 16: కాశ్మీర్‌లో తమ సేనలను వచ్చే ఏప్రిల్ 1వ తేదీకి 1949 నాటి స్థాయికి తగ్గించేందుకు భారత, పాకిస్తాన్ దేశాలు రెండూ అంగీకరించాయనీ, ఆ తగ్గింపు పనితీరు వ్యవహారాలలో జరుగుతుం[illegible] తెలియచేశారు. ఇరువురు ప్రతినిధులు ఈనెల 21 న ఢిల్లీలో సమావేశం కానున్నారని తెలుపడింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : భారత్, జపాన్ దేశాలమధ్యఉన్నతస్థాయిసంప్రదింపుల మొదటి సమావేశం మార్చి 3, 4 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుందని, అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

ఆహార మండలాల పరిశీలనకై నిపుణుల సంఘం

ఫిబ్రవరి 16 :

ఆహారమండలాల భవితవ్యాన్ని గురించి పరిశీలించేందుకు త్వరలోనే ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నేడు రాజ్యసభలో ఆహార శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ పై విషయం తెలియజేశారు.

ఆహార మండలాలను రద్దు చేయడమా, ప్రస్తుతం ఉన్నట్లు ఉంచడమా, లేకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడమా అనే విషయాలను నిపుణుల సంఘం పరిశీలిస్తుంది.

దక్షిణ ఆహార మండలం పునరుద్ధరణకు సంబంధించినంత వరకు ముఖ్యమంత్రులు యిందుకు అంగీకరించలేదని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

తాష్కెంట్ లో శాస్త్రికి ఉత్తమ వైద్యం

స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16. తాష్కెంట్‌లో భారత ప్రధాని శ్రీ శాస్త్రికి అత్యుత్తమమైన భారతీయ, సోవియెట్ వైద్య సౌకర్యాలు కలిగించబడినవనీ, విదేశీ వ్యవహారాలమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ శాస్త్రి మరణించిన పరిస్థితులపై తాము చేసిన ప్రకటనపై సభ్యుల ప్రశ్నలకుజవాబిస్తూ శ్రీ సింగ్‌పై విధంగాఅన్నారు

అత్యవసర పరిస్థితులలో అవసరమయ్యే వైద్య పరికరాలన్నీ, శ్రీ శాస్త్రి స్వంత వైద్యులయిన డాక్టర్ చడ్‌వద్ద ఉన్నవని శ్రీ సింగ్ చెప్పారు. ఈ పరికరాలలో ఆక్సిజన్‌కూడా ఉన్నదని, ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీల నయ్యర్ అన్నారు.

హృదయ సంబంధమైన వ్యాధి ఉన్న శ్రీ శాస్త్రికి ప్రతిరోజూ ఎందరు వైద్య పరీక్ష జరుపవలేనని, గుండెపోటు వచ్చినప్పుడు శ్రీ శాస్త్రి గదిలోని కాలింగ్ బెల్లు మోగిందా? అనీ, శ్రీ శాస్త్రికి హృద్రోగం ఉన్నదని సోవియెట్ అధికారులకు తెలియజేశారా? అనీ సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

బ్లాక్ మార్కెట్‌కి పాలపొడి విక్రయం

శాసనసభలో విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : మధ్యాహ్న భోజన పథకానికి ఉపయోగించవలసి ఉన్న పాలపొడి, ఇతర తినుబండారాలు బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించబడుతున్నాయని ఈ వేళ శాసనసభలో సభ్యులు ఆరోపించారు. ఈ క్రమ పద్ధతులను నిరోధించవలసినదిగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన ఒక ప్రశ్నకు విద్యాశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి సమాధానమిస్తున్నప్పుడు, బ్లాక్‌మార్కెట్‌లో పాలపొడి విక్రయించేందుకు పాలపొడిని తీసుకువెడుతుండగా విజయవాడలో ఒక లారీని పట్టివేశారని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు చెప్పారు.

మధ్యాహ్న భోజన పథకానికి చెందిన ఆహారాన్ని బ్లాక్‌మార్కెట్‌లోకి తీసుకువెళ్లే పద్ధతులను నిరోధించవలసినదిగా శ్రీ వావిలాగోపాలకృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు.

మధ్యాహ్న భోజన పథకం అమలుచేసేందుకు తగిన సిబ్బంది ఉందా ? అని శ్రీ ఏ. రాజగోపాల నాయుడు ప్రశ్నించారు.

శ్రీ బలరామిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో లారీలోతీసుకువెడుతున్న పాలపొడి మధ్యాహ్న భోజన పథకానికి చెందినదీ, కాదీ చెప్పడం కష్టమన్నారు. పెక్కు ప్రైవేట్ సంస్థలకుకూడా వ్యాపారం నిమిత్తము పాలపొడి వస్తుందని ఆయన అన్నారు.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, ఫిబ్రవరి 16 :

పెరుగుతు ధర	23.30
ముగింపు ధర	23.25



కరవుభత్యానికి ప్రత్యామ్నాయంగా ఉద్యోగులకు ప్రభుత్వ సహాయం

ఈ సమస్యపై అమూలాగ్రం పునఃపరిశీలనకు ప్రభుత్వ నిర్ణయం : పార్లమెంటులో ఆర్థిక మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 :

ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచి తగు రక్షణ కల్పించి, ఉద్యోగులకు వాస్తవంగా ప్రయోజనం కలిగించే పద్ధతులకై కరవుభత్యం సమస్యను అమూలాగ్రంగా పునఃపరిశీలించటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు లోక్‌సభలో నేడు ఆర్థిక మంత్రి శ్రీ పిచీంద్ర దేశ్‌ముఖ్ ప్రకటించారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి గైకొనవలసిన చర్యలను తాను పరిశీలించగలనని కేంద్ర ఆర్థికమంత్రి నేడు రాజ్యసభలో వాగ్దానం చేశారు.

కేంద్రోద్యోగులకు ఇటీవల పెంచిన కరవుభత్యం సరిపోదనే విషయంపై ప్రశ్నావళివరకు సమాధానం చెబుతూ, బ్లాక్‌మార్కెట్‌ను నిర్మూలనంతగా అదుపులో పెట్టటానికై ప్రభుత్వం యత్నిస్తున్నదని ఆర్థిక మంత్రి అన్నారు. ఇంతటి విస్తృతమైన దేశంలో కేవలం ప్రభుత్వ శాసనాలవల్లనే అది సాధ్యపడదని, ప్రజల సహకరించే పక్షంలో బ్లాక్‌మార్కెట్‌ను మరింతత్వరగా నిర్మూలించవచ్చు అనీ ఆయన అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు : 1000 రూపాయల నుంచి 2250 రూపాయలదాకా వేతనం పొందుతున్న ఉద్యోగులకు కూడా కరవుభత్యం సౌకర్యాన్ని కల్పించే విషయం పరిశీలనలో ఉన్నది.

స్వల్పాదాయవర్గాలకు తగినంత సహాయం లభించలేదన్న విషయంలో ఎలాటి సూచనలు చేసినా ప్రభుత్వం పరిశీలిస్తుంది. కరవుభత్యాన్ని రద్దుచేసి, జీవనవ్యయం పెరుగుదల దృష్ట్యా, తదితర మార్గాలద్వారా పరిహారం కల్పించే విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

పూర్తిగా ధరల పెరుగుదలమేరకు ప్రభుత్వం కరవుభత్యాన్ని ఎందుకు పెంచించలేదని శ్రీ వాజపేయి ప్రశ్నించగా ఆర్థికమంత్రి యిలా సమాధానం చెప్పారు:—

దీనికి కారణం సుంభగ్రహ్యమే. ప్రభుత్వం నిధులను ధరల పెరుగుదల పూర్తిపరిహారం మేరకు ఉద్యోగుల కరవుభత్యం పెంచించటానికేకాక, దేశమంతటికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చుపెట్టవలసి ఉన్నది. ఉద్యోగులకు ధరల పెరుగుదలవల్ల కలిగే ఇబ్బందులు వీలైనంతగా నివారించటానికి తగుపద్ధతులను, చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. గతసంవత్సర కాలంలో ఏర్పడిన ఆర్థికక్లిష్టపరిస్థితికి, క్లిష్టమైన అనావృష్టి, కొన్నివిదేశాలు వాగ్దానం చేసిన సహాయాన్ని నిలిపివేయటం, భారత్—పాకిస్తాన్ యుద్ధం, చైనా దాడి ప్రమాదం దృష్ట్యా, రక్షణ వ్యయం హెచ్చింపు అనే కారణాలు. వీటన్నిటికీ ప్రభుత్వానికి అదుపులేదు. వీటన్నిటికీ ధన అవసరం. దేశశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ధరల పెరుగుదల పూర్తిపరిహారం మేరకు కరవుభత్యాన్ని హెచ్చించటం సాధ్యమా కాదా అనేవిషయంప్రతి ఒక్కరూపరిశీలించాలి.

పరిహరించినంతగా కరవుభత్యం లభించని పరిస్థితిలో స్వల్పాదాయవర్గాల జీవనప్రమాణాలు క్షీణించటం లేదా అని శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నించారు.

శ్రీ చౌధురి : అలా జరుగుతుండవచ్చు. వారికి కొంతవరకు రక్షణ ఉన్నది. ప్రభుత్వ, ప్రైవేటురంగాలలోనివారేకాక స్వతంత్ర జీవనోపాధులు కలవారు, వ్యవసాయ కూలీలవంటి వారందరికీ ధరల పెరుగుదలవల్ల కలుగుతున్న ఇబ్బందులను కూడా ప్రభుత్వం, పార్లమెంటు యోచించవలసి ఉన్నది.

ప్రభుత్వానికి అందుబాటులోవున్న నిధులలో ప్రతిఒక్కరికీ సంపూర్ణంగా సహాయం జేయటం సాధ్యపడదుగనుక, ఇబ్బందులు అందరూ సమానంగా భరించేటట్లు అయినా చేయాలి.

పరోసభ్యుని ప్రశ్నకు సమాధానంచెబుతూ, ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా యిలా అన్నారు : 1965 మార్చి జీవనవ్యయ సూచి 155 పాయింట్లు కాగా, 1965 డిసెంబర్‌కి అది 165 పాయింట్లకు పెరిగింది. అందువేత కరవుభత్యం హెచ్చింపును 1965 డిసెంబర్‌నుంచి అమలులోకి తీసుకు రావటం జరిగింది. ఈ సవరణ ఫలితంగా 600 వరకు వేతనం పొందేవారికి 75 శాతం మేరకు, 600—1000 [illegible]

(మిగిత 2 వ పేజీలో)

బ్యాంకులు జాతీయం చేసే ప్రతిపాదనలేదు

ఆర్థికమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆర్థికమంత్రి శ్రీ పిచీంద్ర దేశ్‌ముఖ్ నేడు రాజ్యసభలో శ్రీయు ఎస్ డుంగార్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

తాష్కెంట్ ప్రకటన పాక్. భారతలకు లాభదాయకం

లోకసభలో శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన : సుస్థిర శాంతిసాధనకు ఇరుపక్షాలు కృషిచేయాలనివివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 :

శాంతి ప్రధానాశయంగాకల తాష్కెంట్ ప్రకటన భారత్—పాకిస్తానులు రెంటికీ వాస్తవంగా లాభకరమని. శాంతిని సుస్థిరం చేసేందుకు, తాష్కెంట్ ప్రకటనకు నిజమైన అర్థం కల్పించేందుకు ఉభయపక్షాలు కృషి చేయాలని విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక సభలో చెప్పారు

తాష్కెంట్ ప్రకటనపై చర్చను ప్రారంభిస్తూ, ఈ ఒప్పందాన్ని పూర్తిసమ్మతంతో, త్రికరణశుద్ధిగా [illegible]

(మిగిత 3 వ పేజీలో)

వియత్నాం సమస్యపై రాష్ట్రపతితో హంఫ్రీ చర్చ

అమెరికా ఉపాధ్యక్షునితో జరిపే సంప్రదింపుల విషయమై మంత్రివర్గంతో ఇందిర సమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 :

అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ నేడు రాష్ట్రపతిని కలుసుకొని వియత్నాం సమస్యలో శాంతిసాధనకై అమెరికా చేస్తున్న కృషిని గురించి వివరించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతితో జరిపిన చర్చలలో ఉత్తర వియత్నాం అధ్యక్షుడు డా. హోచిమిన్ డా. రాధాకృష్ణన్‌కు వంపిన లేఖ ప్రస్తావన కొచ్చినట్లు తెలుస్తున్నది.

అంతర్జాతీయ సంఘం అధ్యక్షురాలిగా భారతదేశం విదుత్వారి సమ్యలో జెనీవా ఒప్పందం పక్షాలకు తన బాధ్యతను నిర్వహించవలసి ఉన్నదని డా. హెచ్ తమ లేఖలో పేర్కొన్నారు.

రేపు శ్రీ హంఫ్రీతో చర్చలు జరుపనున్నందున నేడు ప్రధాని శ్రీమతి గాంధి తమ మంత్రివర్గ సహచరులతో సమాలోచనలు జరిపారు.

భారత వాయకులతో వియత్నాంపై చర్చ జరుగుతూనికితామ. ప్రత్యేకంగా రాలేదని అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ నేడు న్యూఢిల్లీలోనే పాలం విమానాశ్రయంలో ప్రకటించారు.

న్యూఢిల్లీ రాగానే శ్రీ హంఫ్రీకి పాలం విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుసేన్, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ మొదలయిన వారు స్వాగతం ఇచ్చారు.

తమ ఆసియాలో పర్యటనలో భాగంగా శ్రీ హంఫ్రీ రెండు రోజులు భారతదేశానికై ఢిల్లీ వచ్చారు. నేటి రాత్రి సుమారు 45 నిముషాలసేపు ఆయన రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌తో సంభాషణలు జరిపారు. అటు పిమ్మట ఉప రాష్ట్రపతిని కలుసుకొన్నారు.

అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూత హారిమన్‌తో నవీ యుక్కడకు వచ్చిన శ్రీ హంఫ్రీ సమస్యలను తాము భారత వాయకులతో చర్చించ గలమని, ముఖ్యంగా కమ్యూనిస్టుచైనా విస్తరణ కాంక్ష ఏర్పరిచిన సమస్యల గురించి తాము చర్చించ గలమని పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ శ్రీ హంఫ్రీ అన్నారు.

న్యూఢిల్లీ రాగానే శ్రీ హంఫ్రీకి పాలం విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుసేన్, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ మొదలయిన వారు స్వాగతం ఇచ్చారు.

తమ ఆసియాలో పర్యటనలో భాగంగా శ్రీ హంఫ్రీ రెండు రోజులు భారతదేశానికై ఢిల్లీ వచ్చారు. నేటి రాత్రి సుమారు 45 నిముషాలసేపు ఆయన రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌తో సంభాషణలు జరిపారు. అటు పిమ్మట ఉప రాష్ట్రపతిని కలుసుకొన్నారు.

అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూత హారిమన్‌తో నవీ యుక్కడకు వచ్చిన శ్రీ హంఫ్రీ

రాజ్యసభ ఎన్నికలు

సంజీవరెడ్డి సహా 5 గురి పేర్లు సిఫార్సు

హైదరాబాదు, ఫిబ్రవరి 16: రాజ్యసభకు మార్చిలో జరిగే ఎన్నికలకు అభ్యర్థులుగా ఈ దిగువ వరసక్రమంలో ఆదుగురిపేర్లను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం. కేంద్ర ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. (1) నీలం సంజీవరెడ్డి (2) తోటపల్లయ్య (3) అబ్దుల్‌ఖాన్ (4) కె. వి. వాగిరెడ్డి, (5) [illegible]

[illegible] ఎన్నికల సంఘం సమావేశాలకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, రెవెన్యూమంత్రి నూకల రామచంద్రారెడ్డి, అర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి, ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, రాష్ట్రవ్యవహారాలమంత్రి శ్రీ మీర్‌అహ్మదాలీ ఖాన్, బి. రుక్మిణీదేవి, సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శింగిసిద్ధారెడ్డి హాజరయ్యారు.

24 వ తేదీన ఖరారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : రాజ్యసభకు, వివిధరాష్ట్రాల విధానమండలులకు ఒడుగనున్న ద్వివార్షిక ఎన్నికలకు అభ్యర్థుల జాబితాను ఖరారు చేయుటకు కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ సంఘం ఈ నెల 24 వ సమావేశం అవుతుంది. ఫిబ్రవరి 20 కి గాని ఆ లోగాగాని, ప్రదేశ్ ఎన్నికల సంఘాలు తమ సూచనలను అందజేయాలని అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రదేశ్ ఎన్నికల సంఘాలకు ఇదివరకే తెలియజేసింది.

ఆహార సహాయానికై సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

మిత్ర రాజ్యాల పతినిధుల సమావేశం ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 :

వచ్చే నెలలలో దేశంలోని ఆహార పరిస్థితి మరింత క్లిష్టం కాగలదనీ, యీ పరిస్థితివల్ల కలిగే కష్ట నష్టాలను సాధ్యమైనంతవరకు తగ్గించేందుకు కృతనిశ్చయంతో వ్యవహరించాలనీ, ఎదిరించే ధైర్యంతో ఎదుర్కోవాలనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిశ్చయించుకొన్నాయని కేంద్ర ఆహార వ్యవసాయశాఖల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

దేశంలో అధిక కృషి పెట్టడం, విదేశాలనుంచి హెచ్చు సహాయం పెట్టడం ఈ అవాంతరాన్ని దేశం అధిగమించ గలదనే తమ విశ్వాసమని ఆయన అన్నారు.

ఢిల్లీలోని 34 దేశాల రాయబారులతోను, ఎఫిమిది అంతర్జాతీయ వ్యవస్థల ప్రతినిధులతోను జరిపిన సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా చెప్పారు. దేశంలోని ప్రస్తుత ఆహార పరిస్థితిని వివరించేందుకు యీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనడానికి, అధ్యక్షభావిలో వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికీ, మిత్ర దేశాల నుంచి యోయంతో పాటు, ఆహార ధాన్యాలు, ఎరువులు, క్రిమి సంహార మందులు, నౌకలు, రేవులలో దిగుమతి యంత్రాలు భారత దేశానికి కావాలన్నారు.

భారతదేశానికి బియ్యం అమ్మడానికి సిద్ధమైన యువ్వాంగ్‌కోటని బియ్యం పండించే దేశాలకు అయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

భారతదేశ ఆహార పరిస్థితిని గురించి కొన్ని దేశప్రతినిధులతో పేర్కొంటూ వారు ఉపకారవాలు, భయంలేక్క శ్రీ సుబ్రహ్మణ్యం తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

సమితి ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి. ఆర్. సేన్ కూడా యీ సమావేశానికి హాజరయ్యారు.

చతుర్థ ప్రణాళికలో వ్యవసాయోత్పత్తి అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమ వివరాలను కూడా శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. 1966—67 సంవత్సరానికి రూపొందించిన పథకాన్ని గురించి ఆయన నొక్కి చెప్పారు.

దేశంలోని ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఆహార ధాన్యాలను సంపాదిస్తున్నదనీ, సహాయ కార్యక్రమాలను అమలు చేస్తున్నదనీ ఆయన తెలిపారు.

దేశంలోని వనరులను, విదేశాల సహాయాన్ని సేకరించడం ద్వారా పై కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.

రేపు రెండుసార్లు శ్రీమతి గాంధిని కలుసుకొని సంభాషణలు జరుపుతారు.

శ్రీ హంఫ్రీ భక్తడుండి మనిలాకు వెళ్లేముందు శ్రీమతి ఇందిరాగాంధి అయిన గౌరవార్థం విందు చేస్తారు. ఆయన రక్షణ మంత్రి శ్రీ చవాన్‌ను, ఆహార, అర్థిక, ప్రణాళికాశాఖ మంత్రులను కలుసుకొని చర్చలు జరుపుతారు.

భారతదేశం సాధిస్తున్న పురోగతిలో అమెరికా ఎంతవరకు సహాయపడగలదో భారతదేశాధ్యక్షుడుండి తెలుసుకొనేందుకు అమితాసక్తుని ఆయన పత్రికాప్రతినిధులతో చెప్పారు.

వియత్నాం విషయంలో ప్రత్యేక ప్రతిపాదనలు ఏవైనా ఉంటాయని వార్తా అని అడుగగా తాను ప్రత్యేకంగా వియత్నాం గురించి చర్చించటానికి రాలేదని, మొత్తం అంతర్జాతీయ పరిస్థితిని సమీక్ష చేయగలమని అన్నారు.

జరగకుండే సహకారి లూడియానాకు పట్టి అక్కడి వ్యవసాయ విశ్వవిద్యాలయం సందర్శించి శ్రీ హంఫ్రీ భారతదేశంలో వ్యవసాయ అభివృద్ధికి జరుపబడుతున్న కృషి, గ్రామీణ జీవితం మెరుగుతో పెంపొందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రశంసించారు.

వియత్నాంలో సాంఘిక, ఆర్థిక మార్పులు తేవాలని పనోలాలా సమావేశంలో చేసిన నిర్ణయాలు అమెరికా పరికంగా అమలు చేయవలసిందే తాము భారత వాయకులకు వివరించటమే, అమెరికా చేసిన నిర్ణయాలను మిత్రరాజ్యాలకు వివరించేటప్పుడు తెలియజేయాలని అభ్యర్థించాడు శ్రీ హంఫ్రీ అభిప్రాయపడ్డారని శ్రీ హంఫ్రీ వివరించారు.

వియత్నాం సమస్యపై ప్రత్యేకంగా చర్చలు జరుపేందుకు తాము రాలేదని శ్రీ హంఫ్రీ చెప్పినప్పటికీ, వియత్నాంలో పోరు నిలిపేయటం భారత్ మధ్యవర్తి కోరేంతవరకు ఆయన ఎన్నాయి అభిప్రాయాలు భావిస్తున్నారు.

EDUCATIONAL

"Account Test (Andhra Pradesh) for: Executive Officers Subordinate officers parts I & II; P. W. D., Headmaster's Deputy Inspector's Test. Zilla Parishad Account Test. Postal Tuition Offered. Prospectus Free. Apply to: Account Test institute, Egmore, Madras-8."

ఇవి చదివేరా?

విద్యాదర్శిని:- మీ పిల్లల బాగుకు పనికివచ్చే కొన్ని వందల ఉపయోగ విద్యా వివరాలు రూ.5-00 చేతిమందులు- ధనసంపాదనకు పనికివచ్చే అనేక వందల మందులసరుకులూచేసే సులభ మార్గాలు రూ.3-50 మంత్రశక్తి- మిరాకోర్లేలు సిద్ధింపజేసే అనేకమంత్రాలు బాణామతి- వశ్యరహస్యాలు, సాధన మార్గాలు. రూ. 3-50 జీవిత రహస్యాలు- మీదాంపత్యసుఖానికివెందనీ తెలుసుకోవడ్డ అనేక కామ సూత్రాలు. రూ. 3-50 యువతి- స్త్రీలనుగురించి తెలుసుకోదగ్గ అనేక కుంచి కుతూహల విషయాలు. రూ. 3-50 వంశాపనము- అవునరం లేనపుడు గర్భం రాకుండా ఉండ నవీన సులభ మార్గాలు రూ. 3-50 పోస్టుఖర్చులూచేతం దేశనేత ప్రచురణలు ఏలూరు ఉచితపు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా పంపబడును

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5.50. (1) కొక్కోక శాస్త్రం (2) నవగ్రాత్ (3) మంజన వజ్రములు (4) 84 ఆసనములు. (5) రహస్య బొటో ఆల్బం, ఒక్కొక్క పుస్తకం రు. 2/— పోస్టేజి, ప్యాకింగు అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA BOOK DEPOT (APD-7) Beat No. 13, ALIGARH.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:
మా ప్రధాన వైద్యులు
ఆర్. శంకరనారాయణన్, B.A;BL

ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మవ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర, తెల్ల మచ్చలు, చిడుము, నవాయి వగైరా వ్యాధులుగలవారు రోగిని పంపదించి ఔషధములు పుచ్చుకొనండి.

రాజమండ్రి: 20-2-66 శాంతి నివాస్, మెయిన్‌రోడ్. విజయవాడ: 16-2-66 & 17-2-66 మోడరన్ కేఫ్, సామర్లకోట చౌకు. భీమవరం: 18-2-66 శ్రీ పణ్ణుశ్రీ విలాస్, మెయిన్ రోడ్. ఆడపిల్లగూడెం: 19-2-66 శాంతివాస్, రైల్వేస్టేషన్ వద్ద.
సంప్రదించువేళలు ఉ. 9-12 & సా. 2-5
ANANDA VAIDYASALAI, PALNI (S.I.)

వియత్నాం యుద్ధం: డిగాల్ నిశిత విమర్శ

జనీవా ఒప్పందాల అమలే పరిష్కార మార్గమని హోచిమిన్‌కు లేఖలో సూచన

పారిస్, ఫిబ్రవరి 16:

వియత్నాం యుద్ధాన్ని ఖండిస్తూ, ఆ సమస్యకు సైనిక పరిష్కారం అసాధ్యమని ఫ్రాన్స్ అధ్యక్షుడు జనరల్ డిగాల్ పునరుద్ఘాటించారు.

వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ లేఖకు సమాధానంలో జనరల్ డిగాల్ సైనికేతరంగా తెలిపారు.

ఆయన ఆ లేఖలో ఇంకా యిలా అన్నారు: సైనిక పరిష్కారయత్నాలన్నిటినీ మేము నిరసిస్తున్నాము. పోరాటం కొనసాగటం మాకు అసమ్మతం. పరిష్కార సాధనఅంటూ ఆ పోరాటాన్ని విస్తరించటాన్ని మేము అంగీకరించం".

అధ్యక్షుడు డిగాల్ తన లేఖలో అమెరికాను ప్రస్తావించలేదు. పోరాటం నిలుపుదలకు తాను యత్నిస్తానని కూడా ఆయన హామీ ఇవ్వలేదు.

ఇండో-చైనాలో శాంతిని స్థాపించిన 1954 జెనీవా ఒప్పందాలతో ఇచ్చిన హామీలకు ప్రస్తుత పరిస్థితి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

రాజకీయ పరిష్కారంలో రెండు అంశాలున్నాయి:— 1) వియత్నాం ఏకీకరణ విషయం ప్రస్తావన లేకుండా దక్షిణవియత్నాంలో ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. యుద్ధం కొనసాగినంతకాలం వియత్నాం ఉభయప్రాంతాల ఏకీకరణ ఏలాగూ సాధ్యపడదు.

2) 1954 జెనీవా ఒప్పందంలో వియత్నాం స్వాతంత్ర్య, తాటస్థ్యాలకై ఉభయ పక్షాలవారు తమ తమ హామీలను అమలు జరపాలి.

వియత్నాంపై అణ్వస్త్ర ప్రయోగం జరగబోదు

వాషింగ్టన్: ఉత్తరవియత్నాంపై అమెరికా అణ్వస్త్రాలను ప్రయోగించబోదని రక్షణ శాఖ మంత్రి రాబర్ట్ మాక్నమారా పార్లమెంటు ఎగువసభ, రక్షణ వ్యవహారాలసంఘ సమావేశాలలో ఇటీవల ప్రకటించారు.

ఉత్తరవియత్నాం రాజధాని వ్యవస్థను నిర్మూలించే నిమిత్తం సైనిక వ్యూహాన్ని మార్చుచేయాలని అమెరికన్ నాయకు లెవరూ కోరలేదని ఆయన వివరించారు.

రాజధాని వార్తలు

'విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి'

ఎ. యు. కళాశాల సభలో శ్రీ భగవాన్‌దాస్ ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 విద్యార్థులు క్రమశిక్షణను, సహకార దృక్పథాన్ని అలవరచుకొనాలని విద్యాశాఖ కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్ మొన్న సాయంకాలం ఇక్కడ ఉద్బోధించారు.

ఆస్వర్—ఆలాపన కళాశాల వార్షికోత్సవానకు శ్రీ భగవాన్‌దాస్ అధ్యక్షతవహించారు. ప్రత్యామ్నాయపద్ధతిని కనుగొనేవరకు ప్రస్తుత పరీక్షావిధానం పుండలన్నారు గత విద్యాసంవత్సరంలో ఎ. యు. కళాశాల సాధించిన ప్రగతిని ఆయన ప్రశంసించారు.

అనుబంధ కళాశాలల అధ్యాపకుల పర్యేక్షణ పరిస్థితులను గురించి ఆయన ప్రస్తావిస్తూ, అధ్యాపకుల ప్రావిడెంట్‌ఫండ్‌నిధికి ప్రభుత్వం తనవాటాను చెల్లించే విషయాన్ని గురించి పరిశీలిస్తున్నదని చెప్పారు. వివిధ అంశాలలో కరస్పాండెన్స్‌కోర్సులను ప్రవేశపెట్టే ప్రతిపాదన కూడా పరిశీలనలో వున్నదన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సయ్యిద్ అలీఅక్బర్ నివేదికను చదివారు. విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఫరూకుమొహిద్దీన్ వందనసమర్పణ చేశారు.

సర్వోదయ ఉద్యమం శిక్షణ కేంద్రం

హైదరాబాద్‌లో ఏర్పాటు గోరాకు స్థలం కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 16: రాష్ట్ర భూదానసమితివారు రాజేంద్రనగర్ పరిధిలో సర్వోదయ నాయకుడు శ్రీ రామచంద్ర రావుకు (గోరా) 300 చదరపు గజాలస్థలాన్ని కేటాయించారు. ఈ స్థలంలో సర్వోదయ కార్యకలాపాల శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పుతారు.

శ్రీ గోరా మార్చి ఏప్రిల్‌లో తన నివాసాన్ని హైదరాబాద్‌కు మార్చుకొంటారు. నిరాడంబర జీవనానికి, పార్టీరహిత ప్రజాస్వామ్య వ్యవస్థ స్థాపనకు అనుకూలంగా జరిపే ఉద్యమంలో శ్రీ గోరా సర్వోదయ కార్యకర్తలకు ఇక్కడ శిక్షణ నిస్తారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 16: తాడేపల్లి ఇ. ఐ. ఎల్. ప్యారీ కంపెనీ యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చిన పారిశ్రామిక వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు హైదరాబాద్‌లోని పారిశ్రామిక వివాదాల ట్రిబ్యునల్‌కు నివేదించారు.

—:o:—

సభలు - సమావేశాలు

విజయవాడ రామకోటి మహోత్సవాలలో 17 వ తేదీ ఉదయం శ్రీయుతులు లంకా నరసింహశాస్త్రి, కలగ ఆంజనేయశాస్త్రి గార్ల ప్రవచనాలు, శ్రీ ప్రతాపగిరిలక్ష్మీనరసింహశాస్త్రి హరికథాగానం, సాయంత్రం శ్రీ నందిగామ గురునాథ మహంకాళిరావు 'కథా సంకీర్తనము' శ్రీ సీతారామ యతీంద్రుల మహా సంకీర్తన. శ్రీ బమ్మిడపాటి హాథిరామదాసుల ప్రవచనం, శ్రీయుతులు ఎదేవానంద ఈశ్వర ప్రగడ శేషావతారంగార్ల ప్రవచనాలు, శ్రీయుతులు రాజశేఖరుని లక్ష్మీపతిరావు చింతాడ బాలభాస్కరరర్మ గార్ల హరికథ గానము జరుగుతాయి.

• • •

శ్రీ నల్లూరు నంగిలిసభ అధ్యక్షులు పరిడండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో 18 వ తేదీన శ్రీ పాలూరి ఎ. జి. సుబ్రహ్మణ్యం పంగిలిశర్మకు జరుగుతుంది. శ్రీయుతులు లాల్గూడి జయరామన్, ఉమయార్ పురం కె. శివరామన్ మృదంగం దాయిస్తారు.

• • •

ఆంధ్రప్రదేశ్ సైకిల్ రిక్షాట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం రాజమహేంద్రవరం మెరకవీధిలోని లిరుపతి రాయ కాంగ్రెస్ భవనమందు 26, 27 తేదీలలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ బెల్లిన రాయణరావు ప్రకటిస్తున్నారు.

• • •

ఆంధ్రప్రదేశ్ 4 వ రైతు మహాసభ ఫిబ్రవరి 24, 25, 26 తేదీలలో ఎడిలిగూడెంలో జరుగుతుంది.

• • •

విజయవాడలో శ్రీ అయ్యా పరమేశ్వరీ అన్నప్రదాన కమిటీవారి ఆధ్వర్యాన 16 వ తేదీ నుండి 22వరకు పాతశివాలయంలో శ్రీ ప్రభుదాసా మల్లేశ్వర, శ్రీ మంత మల్లేశ్వర, శ్రీభద్రదాసి, శ్రీవీరభద్రస్వామివార్ల కల్యాణ, రథి, పుష్పయాగోత్సవాలు జరుగుతాయి.

• • •

గుంటూరు పిన్నపురంలోని శ్రీ భృంగేశంకరమఠ ప్రాంగణంలో శ్రీ భృంగేరి పీఠాధిపతుల సమక్షంలో శ్రీ కోలాచల యజ్ఞనారాయణ దీక్షితులు రచించిన సంస్కృత నాటిక 'పరాధిని' ప్రదర్శించబడుతుంది. నాట్యాచార్య శ్రీ బద్రా సుబ్రహ్మణ్యశాస్త్రి 'పరాధిని' పాత్ర నిర్వహిస్తారు.

• • •

ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్ కార్యాలయ సమావేశం 20 వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ కార్యాలయంలో జరుగుతుంది. అధికధరల మధ్యన వ్యవసాయ సామగ్రి జరుగుతున్నట్లు, దళారీ సమితులు నిర్మూలన ప్రదేశ్ రైతులసంఘపు రైతులకు విద్యాలయం మొదలగు విషయాలు చర్చించబడుతాయి.

శరణార్థులకు పంపే బహుమతులు

రవాణాఛార్జీ మినహాయింపుకు రైల్వేబోర్డు సమ్మతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16: శరణార్థులకు పంపిణీచేయడంకోసం న్యూఢిల్లీలోని కేంద్ర పౌరసంఘం అధ్యక్షుని పంపే బహుమతులకు రవాణా ఛార్జీని వసూలు చేయకుండా ఉండడానికి రైల్వే బోర్డు అంగీకరించింది. అలాగే కేంద్ర పౌర సంఘ అధ్యక్షులు వివిధ ప్రాంతాలలోని కాంటీకీలకులకు పంపే సరకులకుకూడా ఛార్జీని వసూలు చేయరు.

ఈ బహుమతులు శరణార్థులకు ఉద్దేశించినట్టివేనని లేబిల్ పట్టికీటులు ఒక దానిని బంగిలతో జతపరచవలసి ఉంటుంది.

ఫిలింఇన్‌స్టిట్యూట్‌లోని ఆంధ్ర విద్యార్థులకు ఉపకార వేతనాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16: పూనాలోని ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో అధ్యయనం చేసే నలుగురు ఆంధ్ర విద్యార్థులకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయల వంతున ఉపకార వేతనాలు యివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈ విషయాన్ని సచివాలయ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

చిత్రానువాద రచన, దర్శకత్వం, సినిమాటోగ్రఫీ, శబ్దగ్రహణం, ఫిలిం ఎడిటింగ్ అభ్యసించే విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలు చెల్లించబడతాయని శ్రీ గురుమూర్తి చెప్పారు.

ఉపకార వేతనాలు యివ్వేందుకు, నలుగురు విద్యార్థులను ఎన్నిక చేయడానికిగాను సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్, విద్యాశాఖ డైరెక్టర్, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్, సచివాలయంలోని విద్యాశాఖ ప్రతినిధి సభ్యులుగా ఒక సంఘాన్ని నియమించినట్లు శ్రీ గురుమూర్తి తెలియజేశారు. పూనాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పిడుగురు విద్యార్థులు, ఫిలిం ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం చేస్తున్నారు.

రహస్య ఓటింగ్ ద్వారా సహకార సంస్థల ఎన్నికలు

రాష్ట్రమంత్రి అంగీకారం సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 15:

రాష్ట్రంలోని సహకార సంఘాలకు జరిగే ఎన్నికలు రహస్య బాలట్ ద్వారా జరిపించే ఏర్పాటు చేసేందుకు, సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి నేడు అంగీకరించారు

ప్రతిపక్షాలపై మేరకు కోరిన కోరికకు మంత్రి తమ ఆమోదం తెలిపారు.

బిల్లు మూడవ పఠనం అయినతర్వాత మంత్రి సమాధానమిచ్చిన అనంతరం 1966 ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థల (సవరణ) బిల్లును సభ ఆమోదించింది. ప్రతిపక్షాలవారు సూచించిన సవరణలన్నీ వీగిపోయాయి.

ఈ రహస్య వోటింగ్ పద్ధతికి, స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలానికి సంబంధించిన సవరణలపై విస్తారంగా చర్చ జరిగింది. స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలంపై ప్రతిపక్షాల పట్టుదలపై వోటింగ్ జరపగా, ప్రతిపాదనకు అనుకూలంగా 23 వోట్లు ప్రతికూలంగా 51 వోట్లు వచ్చాయి.

సహకార సంఘాల పరిపాలనను బాగుచెయ్యడానికే, ప్రభుత్వం చట్టాన్ని సవరించటానికి ప్రయత్నం చేసినదని, ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి, ఇవ్వాళ రాష్ట్ర శాసనసభలో సహకారచట్టం రెండవ సవరణబిల్లుపై చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

చర్చకు సమాధానంగా మంత్రి యిలా చెప్పారు: "ఈ బిల్లుపై మాట్లాడిన గౌరవ సభ్యులు బిల్లును హెచ్చుగా విమర్శించలేదు అయినప్పటికి సవరణలుమాత్రం చెప్పారు. ఈ సంఘాలలో కొంతమంది సభ్యత్వాన్ని నిలుపుగా పుచ్చుకొన్నారని అన్నారు. సహకార సంఘంలో చేరటానికి, ఎవరైనా దరఖాస్తు యివ్వవచ్చు."

మీనాక్షి దేవాలయం గోపురంమీద వృద్ధుని ఆత్మహత్య

మధురై, ఫిబ్రవరి 16: శ్రీ మీనాక్షి దేవాలయం తూర్పు గోపురం పైన అంతస్తులో, తువ్వాలుతో ఉరిపేసుకున్న 50 సంవత్సరాల వృద్ధుని శరీరాన్ని, నగర పోలీసులు నిన్న అర్ధరాత్రి తొలగించారు.

వృద్ధుడి వృత్తిదేహం ఉన్న చోటుకు దగ్గరలోనే ఉన్న కొంత డబ్బును, మధురై నుంచి పూనాలోకు పోయేందుకు రైలు టిక్కెట్టును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మృతదేహం జాగా జాగ్రత్తపరిచి ఉన్నదని అయితే, ఎలుకలు వారం రోజుల క్రితమే మరణించి ఉండవచ్చునని పోలీసులు చెప్పారు.

గోపురంపై మొలిచిన మొక్కలను తొలగించేందుకు ఎర్పాటు చేసిన దేవాలయం సిబ్బంది, వృద్ధుడి దేహాన్ని చూసి పోలీసులకు తెలియజేశారు.

పేరుప్రభావం!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: భారతదేశ ఒక విమాన ప్రమాదంలో మరణించడన్ను అనుమానంవున్న కారణంగా, ఆయన పంపిన చెక్కులను ఒక స్థానిక బ్యాంకు తిప్పి పంపేసిన సంఘటన ఒకటి తెలియవచ్చింది.

బ్యాంకువారి 'పూర్వగామాలకి' చెప్పి పోయిన ఖాతాదారు—శ్రీఆర్. రామానుజం అనే ఢిల్లీ పత్రికా రచయిత—బ్యాంకువారిని పంపాయిషీ కోరారు.

అయితే, చెక్కులను తిప్పివేయటానికి మేనేజర్‌పక్క ఆగిరంత కారణం లేకపోలేదు. జెనీవాబయల్గర్ రోయింగ్ విమానప్రమాదంలో, పద్రామను చెందిన ఎల్. రామానుజం అనే ఆయన మరణించినట్లు బ్యాంకువారికి ఇటీవలే తెలిసింటట.

కేరళ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ పదవి

సామ్యూల్ మత్తాయినియామకం చెల్లనేరదని హైకోర్టులోపిటిషన్

ఎర్నాకుళం, ఫిబ్రవరి 15: విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌హోదాలో కేరళ మాజీ గవర్నర్ ఎ. సి. జైన్ కేరళ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ సామ్యూల్ మత్తాయ్‌ను తిరిగి నియమించడం చెల్లనేరదని పనాలుచేస్తూ, రాజ్యాంగంలోని 226 అధికరణక్రింద దాఖలుచేయబడిన ఒక పిటిషన్‌పై కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. కె. మాత్యు నేడు విచారణకు స్వీకరించారు. న్యాయమూర్తి ప్రతివాదులకు నోటీసులు పంపవలసిందిగా ఉత్తర్వు చేశారు.

విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యుడు శ్రీ ఉన్నికృష్ణపిళ్లై ఈ పిటిషన్ దాఖలుచేస్తూ, 1966 జనవరి 28 న శ్రీ మత్తాయ్‌ను వైస్‌ఛాన్సలర్‌గా నియమిస్తూ, ఉత్తర్వు జారీచేసినప్పుడు శ్రీ జైన్ కేరళ గవర్నర్ పదవిలో లేరని, ఆయన రాజీనామా చేసి వున్నారని చెప్పారు. అంతేకాక రాజ్యాంగవ్యవస్థ క్రింద శాసనం చేయవలసింది రాష్ట్రపతి కాని, గవర్నర్ కాదని, అందువల్ల సామ్యూల్ మత్తాయ్‌ను వైస్‌ఛాన్సలర్ పదవిలో నియామకం చెల్లదని ఆయన అన్నారు.

భారత్‌కు ఆహారదాతల బృందం ఏర్పాటు

అంతర్జాతీయ సమావేశానికి అమెరికా యత్నించే అవకాశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 15:

ఆహారం కొరతవల్ల ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కొనటంలో భారత్‌కు ఇతోధికంగా సహాయంచేసే దాతల బృందాన్ని ఏర్పాటు చేయటానికి అమెరికా ఒక పథకాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తున్నది.

అధ్యక్షుడు జాన్సన్ త్వరలోనే ఈ పథకానికి తుదిమెరుగులు దిద్ది, సోవియట్ యూనియన్‌తోసహా వివిధ దేశాలకు విజ్ఞప్తి చేయబడ్డట్లు తెలుస్తున్నది. ఆస్ట్రేలియా, కెనడా, జపాన్ దేశాలు ఈ కార్యక్రమంలో ప్రధానపాత్ర వహించనున్నాయి.

అధ్యక్షుడు జాన్సన్‌తో నిన్న సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం, వెదర్బర్న్ ఏడే శాంగమంత్రి డాక్టర్ తోమస్ అన్స్ ఈ పథకం విషయం వెల్లడించారు.

భారతదేశానికిచేసే సహాయం విషయంలో సమస్యసాధనకై అధ్యక్షుడు జాన్సన్ అంతర్జాతీయ సహకారాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు డాక్టర్ అన్స్ వెల్లడించారు.

అయితే ఆ విషయాన్ని పరిశీలించటం మాత్రమే జరుగుతున్నదనీ, సమావేశఏర్పాటు చేయాలనే సమగ్రపథకమేమీ ఇంకపరకూ లేదని వైట్‌హౌస్ అధికార ప్రతినిధి అన్నారు.

దాతల బృందాన్ని ఏర్పాటు చేయాలనే పథకం పరిశీలనలో ఉన్నట్లు అధికారవర్గాలవారు ధ్రువపరిచారు.

ఆహారం, జనాభాపెరుగుదల సమస్య పరిష్కారం కేవలం అమెరికాబాధ్యతే కాదనీ, అయితేత అంతర్జాతీయస్థాయిలో భారత్‌కు ఆహారసహాయం జరగాలనీ, అధ్యక్షుడు జాన్సన్ భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఈ పట్టణపల్ల వ్యవసాయరంగాన్ని మెరుగు పరుచుకోవటానికి, ఎరువుల ఉత్పత్తికి పూనుకోవటానికి భారత్ ఉపక్రమించేందుకు దోహదం జరగగలదని వారు వాదిస్తున్నారు.

భారత్‌లో ఆహారంకొరత కనీసం రెండేండ్ల పాటు అయినా కొనసాగగలదని ఇక్కడికిలందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

భారత్‌కు ఆహారవాటల బృందం నిర్వహణకు అవసరమైన అధికార యంత్రాంగాన్ని సమకూర్చవలసిందిగా సమితి అపార వ్యవసాయసంస్థను కోరాలనే యోచనకూడా అమెరికా ప్రభుత్వానికి ఉన్నది.

ఆహారం సరఫరా మాత్రమేకాక, ఎరువుల ఉత్పత్తి, ఆ రెండు పదార్థాల రవాణా ఏర్పాట్లనుసైతం ఈ దాతలబృందం సమన్వయపరచవలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో కుటుంబనియంత్రణ చర్యలకు సహాయంచేసే ఏర్పాట్లు కూడా వుంటవి.

భారత్‌కు సరఫరాచేసే ఆహారధాన్యాలలో 50 నుంచి 80 శాతందాకా అమెరికాయే సమకూర్చవలసి ఉన్నది.

ఇతోధికంగా గోధుమ సరఫరా చేయవలసిందని కెనడా, ఆస్ట్రేలియాలను, ఎరువుల ఉత్పత్తి, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు తోడ్పడవలసిందిగా జపాన్‌ను కోరటం జరుగుతుంది. రష్యా ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి అంగీకరించేట్లయితే, కొంత ధాన్యం సరఫరా చేయవచ్చు, నౌకారవాణాద్వారా తోడ్పడవచ్చు.

అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా అధ్యక్షుడు జాన్సన్ రష్యాకు చెక్కుచార్లు విజ్ఞప్తి చేశారు.

తాష్కెంట్ సమావేశం ఏర్పాటులో కనబరచిన ఆసక్తిదృష్ట్యా, సమితి అధ్యక్షుడు భారత్‌కు సహాయంచేసే కార్యక్రమంలో పాల్గొనటానికి రష్యా అంగీకరించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

పరిశీలన మాత్రమే జరుగుతున్నట్టు వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 16: భారత్‌కు సహాయం చేసేందుకు, అంతర్జాతీయ మహాసభ ఏర్పాటు ప్రయత్నాలేమీ జరగటంలేదనీ, అయితే ఈ విషయాన్ని అక్కడ చర్చించటం మాత్రం జరుగుతున్నదని, వైట్‌హౌస్ ప్రతినిధి శ్రీ బిల్‌మోయర్స్ నిన్న ఇక్కడ చెప్పారు.

భారతకు సహాయంచేసే దేశాలమధ్య సమన్వయం సాధించేందుకు అయా దేశాల సహకారం ఏర్పాటుచేసే విషయాన్ని శ్రీ జాన్సన్ పరిశీలిస్తున్నారని, వెదర్బర్న్స్ ఏడే శాంగమంత్రి చేసిన ప్రకటన దృష్ట్యా ఎట్టి లక్షణాలు కలుగకుండే నిమిత్తము శ్రీ మోయర్స్ పై ప్రకటన చేశారు.

డిఫెన్స్ ఫుడ్ రిసర్చ్ లాబొరేటరీ, మైసూర్

ఈ క్రింద తెలిపిన తాత్కాలిక ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుతున్నవి. వయోపరిమితి: 18—35 యేండ్లు పద్య ఉండవలెను. ఇండియాలోని హాజీ పోర్టుగల ప్రాంతములైన గోవా, దామన్, డయ్యా నివాసస్థులకు 3 యేండ్లవరకు, షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు 5 యేండ్లవరకు హెచ్చింపబడును. ఎన్నుకోబడిన అభ్యర్థులు ఇండియాలోని యే ప్రాంతమునకైనను మరియు ఎల్లుప్పుడైనను తెగలకు బదిలీ చేయబడవచ్చును.

1. ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక — 1. షెడ్యూల్డు కులముల అభ్యర్థికి కేటాయించబడినది. తగిన అభ్యర్థి లభింపకున్నచో రిజర్వు చేయబడనిదిగా భావింపబడును. అర్హతలు (ఎ) ఇంగ్లీషు చదువను వ్రాయను తెలిసియుండవలెను. (బి) అన్నిరకములైన యంత్రభాగములు (అనగా వోల్టుమీటర్లు, ఆర్మేచర్లు, ప్రెషర్‌గేజీలు వగైరా) పరీక్షించుటకు, వోపరాల్ చేయుటకు మరియు స్థాయినిర్ణయించుటకు, ఎలక్ట్రిసిటీ మరియు మాగ్నటిజమ్ లేక ఆప్టిక్సునందు మంచి పరిజ్ఞానము ఉండవలెను. (సి) దశాంశపద్ధతి విభాగములలో వ్రాసిన డ్రాయింగులు చదివి అర్థము చేసుకొనుటకు సామాన్య స్కెచ్చీలు తీసి పని చేయుటకు తెలిసియుండవలెను. (డి) వర్క్‌షాపునందు పనిచేసిన అనుభవము మరియు సమూనాతయారు, మోల్డింగ్ మరియు కాస్టింగ్ విధానములు తెలిసియుండవలెను. (ఇ) ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్కుగా 5 యేండ్ల ప్రత్యక్ష అనుభవము ఉండవలెను. జీతము: రు. 150—5—175—6—205—ఇబి—7—240.

2. స్పెషల్‌ప్యాకర్—1. అర్హతలు: ప్యాకింగ్ సెక్షికునందు డిప్లొమా మరియు లఘోపదార్థాల ప్యాకేజింగ్‌నందు 2 యేండ్ల అనుభవము, మరియు ప్యాకేజీలు రూపొందించటలో క్రొత్తపద్ధతులు ప్రవేశపెట్టగల ఉత్సాహము కలిగియుండవలెను. ఇంగ్లీషు వ్రాయను, చదువను తెలిసి యుండవలెను. జీతము: 85—2—95—3—110—ఇబి—3—128

దరఖాస్తు ఫారములందు (1) పేరు, అడ్రసు, (2) దరఖాస్తు చేసిన ఉద్యోగము (3) పుట్టిన తేది, స్థలము, (4) జాతి, (5) లోగడ చేసిన లేక ప్రస్తుతము చేయుచున్న ఉద్యోగముల ఉన్నయిదూ యజమానులపేర్లు, ఉద్యోగము చేసిన కాలము, పొందిన జీతము మరియు ఆ వెన్నుల వివరములు, (6) శిక్షణ మరియు అనుభవము, (7) విద్యార్హతలు, (8) షెడ్యూల్డు కులములకు లేక తెగలకు చెందినవారా? అను వివరములతోపాటు సెర్టిఫికేట్లు మరియు నకలు ఫీజు, కవరులోపల దరఖాస్తులు లేదా 15—3—66 నాటికి చేరునట్లు ఆఫీసర్ ఇన్‌చార్జి, ఫుడ్ డిఫెన్స్ ఫుడ్‌రిసర్చ్ లేబొరేటరీ, మైసూర్, పి. బి. నం. 45, పై చిరునామాకు పంపవలెను. పదవీలో దరఖాస్తు చేసి ఉద్యోగములోనికి వస్తున్నట్లయితే ఉద్యోగము పేరు స్పష్టముగా వ్రాయవలెను. ప్రస్తుతము ఉద్యోగములో నుండువారు తమ అధికారుల ద్వారా దరఖాస్తులు పంపవలెనని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎమ్సుచేయబడ్డ సిఫారసు చేసి అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. బ్రహ్మ్యాన్ టి. ఎ. భగవాన్
DA 2698

దివాళాతీశానని ప్రజల ధనం అపహరణ

ఇండోర్‌లో పోలీసులచే ఒక వ్యక్తి అరెస్టు

ఇండోర్, ఫిబ్రవరి 16: ఇక్కడకు సమీపంగాపున్న ఒక కంటోన్మెంట్‌రోడ్ ఒక స్థైటేటు బ్యాంకింగ్ కంపెనీ యజమాని అయిన రామ్‌చందర్‌ను, భారత శిక్షాస్మృతిలోని 409 వ అధికరణంక్రింద సి. ఐ. డి. పోలీసులు గతశుక్రవారంనాడు అరెస్టు చేశారు. ఒక స్థానికుడు తనవద్ద దాచిన లక్ష రూపాయలు అపహరించాడన్న ఆరోపణపై ఈ అరెస్టు జరిగింది.

మేజిస్ట్రేటుముందు రామ్‌చందర్‌ను హాజరుపెట్టగా, 25 వేల రూపాయలమేరకు సెక్యూరిటీ, అదే మొత్తానికి ఒక బాండు యిచ్చినమీదట ఆయనను మేజిస్ట్రేటు జెయిలుమీద విడుదల చేశారు.

తనను అప్పులు తీర్చలేనివాడుగా ప్రకటించవలసిందిగా, ఇండోర్ న్యాయస్థానంలో రామ్‌చందర్ 1963 లో దరఖాస్తు దాఖలు చేసి కొన్ని తర్వాత, అతడిపై క్రిమినల్ ఫిర్యాదులు రాగా, సి. ఐ.డి.లు దర్యాప్తు ప్రారంభించి చివరికి అరెస్టు చేశారు.

రామ్‌చందర్ తాను దివాళా ఎత్తినట్లుగా ప్రకటించినందువల్ల, తమ డబ్బును అతని వద్ద దాచుకున్న పెక్కుమంది సైనికాధికారులకు డెబ్బైలక్షల రూపాయలు మేరకు రామ్‌చందర్ చేసిన అపహరణలపై దర్యాప్తు యింకా కొనసాగుతున్నదని కూడా మీరు వాదించవచ్చు.

లోక్‌సభలో శ్రీ చౌధురి ప్రకటన

కేంద్రోద్యోగం కరవుభత్యం హెచ్చింపుపై శ్రీ యస్. యస్. జెనర్జీ, ప్రభృతులు సమర్పించిన సావధానతాస్థానానికి సమాధానం చెబుతూ, లోకసభలో అర్థికమంత్రి యిలా అన్నారు:

సమాజంలోని అదితర వర్గాలపై అనుసరిస్తూ భారం విధించనవసరం లేకుండా, ధరల పెరుగుదలకు లక్షణ కల్పిస్తూ, ఉద్యోగులకు నిజమైన ప్రయోజనం కలిగించేందుకై కరవుభత్యం సమస్యను అమలాగ్రంగా పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పుడీ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. సభ్యులేవైనా సూచనలు చేసినా ప్రభుత్వం పరిశీలించగలదు. ఇప్పుడిస్తున్న కరవుభత్యాన్ని రద్దుచేసే ప్రసక్తే లేదు.

దాన్‌కమిషన్ సిఫార్సులను

హైకోర్టు న్యాయమూర్తుల హోదాల పునఃపరిశీలన

లోకసభలో దేశీయాంగ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16.

దేశంలో న్యాయమూర్తులకు సంబంధించిన కొన్ని అంశాలపై తాము భారత్ ప్రధాన న్యాయమూర్తితో చర్చలు జరుపుతున్నామని, దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో చెప్పారు.

న్యాయమూర్తుల సంఘం సిఫార్సులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ, తమ చర్చల వ్యవహారం ఏమిటో చెప్పజాలమని, అయితే వ్యవహారమంతటినీ సమీక్షించటం జరుగుతున్నదనీ ఆయన అన్నారు.

హైకోర్టు న్యాయమూర్తుల పనిపరిస్థితులకు సంబంధించిన వివిధ అంశాలపై సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం తిరస్కరించిందా అని పలువురు సభ్యులు శ్రీ నందాను ప్రశ్నించారు.

దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ వి. పి. తుక్లా సమాధానమిస్తూ, ప్రభుత్వం సంఘం చేసిన సిఫార్సులను అతిజాగ్రత్తగా పరిశీలించిందనీ, అయితే అవి ఆమోదించటం సాధ్యం కాకపోవ నిర్ణయానికి వచ్చిందనీ అన్నారు.

గౌరవ జాంపనాల విషయంలో హైకోర్టు న్యాయమూర్తులకు రాష్ట్ర కాబినెట్ మంత్రులహోదా యివ్వాలన్నది సంఘం చేసిన సిఫార్సులలో ఒకటి. హోదాల విషయంకంగా యిదివరలో చేసిన నిర్ణయం పరిశీలనదేనని, దాన్ని యిప్పుడు మార్చవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించింది.

కొన్ని ఆనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ, సంఘం 1963 లో సిఫార్సులు చేసినదనీ, అవి యిప్పుడు పాతబడిపోయినవనీ శ్రీ నందా అన్నారు. ఆ తర్వాత కొన్ని పరిణామాలు సంభవించినవనీ, వాటిని యిప్పుడు పరిశీలించటం జరుగుతున్నదనీ ఆయన చెప్పారు.

అధికోత్పత్తికి భారత్ సేవక్ సమాజ్ ఉద్యమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : దేశ ఆర్థిక సంక్షేమాన్ని పెంపొందించటానికి, ఆహార ఉత్పత్తి, ఆరోగ్య, పరిశుభ్రత, ప్రజావిద్య, చిన్నతరహా పరిశ్రమల కార్యక్రమాలలో తమ కార్యకలాపాలను తీవ్రతరంచేయాలని భారత్ సేవక్‌సమాజ్ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

సమాజ నూతన అధ్యక్షులు శ్రీ హరిబాబు ఉపాధ్యాయ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశవ్యాప్తంగా మధ్యనిషేధోద్యమం, అవినీతి నిరోధక ప్రచారం చేపట్టాలని, ప్రజల [illegible]లను చైతన్యపరచే కేంద్రాలను [illegible]కూడా సమాజ నిర్ణయించింది. మహిళా సంక్షేమం పారదర్శకతకూడా సమాజ కార్యక్రమాలలో భాగంగా ఉంటాయి.

పల్లెల ప్రాంతాలలో పదిగ్రామాలను ఎన్నిక చేసి, ప్రజల సహకారంతో, ప్రజా ప్రాతిపదికతో సమాజ తన కార్యక్రమాలను కొనసాగిస్తున్నది. సమాజకు చెందిన వెయ్యిమంది కార్యకర్తలు ఈ కార్యక్రమాలలో పాల్గొంటారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో, సమాజ నిర్వహించే కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనేందుకు వీరు కృషిచేస్తారు.

దేశంలోని అన్ని స్వచ్ఛంద సంస్థల మహాసభ ఏర్పాటుచేయాలని సమాజ నిర్ణయించింది. సమాజలో చేరవలసినదిగా అన్ని రాజకీయ పక్షాలను ఆహ్వానించింది.

సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకుగాను అయిదు లక్షల రూపాయల నిధి ప్రోగుచేయాలని సమాజ తీర్మానించింది.

రానున్న అయిదు సంవత్సరాలలో మద్య నిషేధం పూర్తిగా అమలుచేయాలని, సమాజ కోరింది. గర్భస్రావాలను చట్టబద్ధం చేయాలన్న ప్రతిపాదనను సమాజ వ్యతిరేకించింది.

అదాయాలు, సామాజికమైన అడ్డుగోడల వల్ల ఏర్పడిన అగాధాలు లేని సమసమాజ నిర్మాణానికి, సమాజ కార్యకర్తలు ఉద్యమం ప్రారంభించాలని, రైల్వేశాఖ సహాయమంత్రి శ్రీ రామ్ సుభాగ్‌సింగ్ అన్నారు.

తాష్కెంట్ ప్రకటనపై రిట్ పంజాబు హైకోర్టు కొట్టివేత

చండీగఢ్, ఫిబ్రవరి 16. తాష్కెంట్ ప్రకటన చెల్లదంటూ అంబాలకు చెందిన శ్రీ అమర్‌సింగ్ గిల్హోత్ దాఖలు చేసిన రిట్‌ను పంజాబు హైకోర్టు కొట్టివేసింది.

ఇటీవల పాకిస్తాన్‌లో భారత దళాలు ఆక్రమించిన ప్రదేశాలను ఖాళీ చేయటం చెల్లదంటూ ఆయన రిట్ దాఖలు చేశారు.

ఇందిరకు రఘునాథ్‌సింగ్ లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : [illegible] సంబంధించి [illegible] కాంగ్రెస్ పార్టీ సభ్యుడు నూర్ మహ్మద్ [illegible], పార్లమెంటు సభ్యులు శ్రీ [illegible] పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరకు ఒక లేఖ వ్రాశారు.

బి. డి. ఓ. ల రద్దుకు కేంద్రం విముఖత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : బి.డి.ఓ. వ్యవస్థను రద్దుచేయాలన్న సభ్యప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో ఉందనీ కేంద్రప్రభుత్వం వెల్లడించలేదు.

పన్నా లోకసభలో శ్రీ కె. సుబ్బాయికుకు [illegible] ప్రశ్నకు సమాధానం [illegible], అవును [illegible] శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విషయం [illegible] చేశారు.

మిత్రా సంఘం నివేదిక

కేంద్రం ఆమోదించినట్లు రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: ధవళేశ్వరం వద్ద గోదావరిబరాజు నిర్మించే స్థలం విషయంలో మిత్రాసంఘం చేసిన సిఫార్సును కేంద్రప్రభుత్వం ఆమోదించి, దానిని అమలు చేయటానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు పంపిందని నేడు రాజ్యసభలో శ్రీ తెంగారీ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర విద్యుచ్ఛక్తి నీటిపారుదలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ తెలియజేశారు.

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మన్నారు.

రెండు దేశాలమధ్య శాంతిని నెలకొల్పడమే శ్రీ శాస్త్రి ప్రధానాశయం. ఆ లక్ష్యంతోనే మొదటినుండి ఆయన కృషి చేశారు అని నేడు తాష్కెంట్ ప్రకటనపై లోకసభలో అనంగమ్మా శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

తమ లక్ష్యాలను శ్రీ శాస్త్రి ఏ విధంగా సాధించారో తెలియజేయటానికి తాష్కెంట్ పత్రాలకు ముందు ప్రారంభోపన్యాసంలో శ్రీ శాస్త్రి పేర్కొన్న అంశాలను శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

భారత పాకిస్తాన్ దేశాలమధ్య దురదృష్టవశాత్తూ పెంపొందిన అపాంచనీయ సంబంధాలను సరిదిద్దేందుకు శ్రీ శాస్త్రి మొదటినుండి కృషి చేశారు. రెండుదేశాల మధ్య సద్సంబంధాల అభివృద్ధికి కూడ మొదటినుండీ కృషి జరిగింది.

భారతీయ విధానానికి పూర్తిగా కట్టుబడివుండే రెండు పక్షం వాదన విదేశానికి కూడా శ్రీ శాస్త్రి సుముఖంగానే ఉన్నారు.

తాష్కెంట్ ప్రకటన కేవలం రెండు దేశాధినేతలకు ఆమోదయోగ్యం అయినదే కాక రెండు దేశాల ప్రజలకు కూడ ఆమోదయోగ్యమైనదిగా ఉండాలి. అందుచేత యీ దృష్టిలో తాష్కెంట్ ప్రకటనను పరిశీలించవలసినదిగా శ్రీ స్వరణ్‌సింగ్ సభ్యులను కోరారు. ఈ ప్రకటనలోని కొన్ని అంశాలు రాజీధోరణిలో ఉన్నాయని అనటంలో సందేహం లేదని ఆయన పేర్కొన్నారు.

రెండు దేశాల ప్రతినిధి వర్గాలవారు తమ తమ దేశాలకు వెళ్లి ఏ దేశానికీ యీ ప్రకటన వలన నష్టం లేదనీ, రెండు దేశాలకు అంతో యింతో లాభమే జరిగిందనీ శాంతిసాధనకు మార్గం ఏర్పడిందని సగర్వంగా చెప్పుకొనవచ్చునని అని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

తాష్కెంట్ ప్రకటనను ఒక పార్టీకి చెందినదిగాకు దేశానికి చెందిన ప్రకటన అని ఆయన అన్నారు.

కాకోర్డ్కర్ అదృశ్యంపై దర్యాప్తు

లోక్‌సభలో శ్రీ హాథీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:

గోవా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడ కాకోర్డ్కర్ అదృశ్యంపై ఇంతవరకు జరిపిన దర్యాప్తును బట్టి ఆయన ఈ ఏడాది జనవరి 1 వ తేదీన జి నాఫుడ్‌లో కన్పించినట్టు తెలిసిందని దేశీయాంగ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ కాకోర్డ్కర్ అదృశ్యంపై ప్రశ్నలకు శ్రీ హాథీ సమాధానమిస్తూ, ఈ దర్యాప్తులో పురోగతి, పై సూచనలు ప్రభుత్వాలకు కేంద్ర సంస్థలు తోడ్పడుతున్నవనీ, ఈ దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదనీ చెప్పారు.

శ్రీ కాకోర్డ్కర్ వివిధ యాత్రా స్థలాలలో కన్పించినట్టు తెలిసిందని ఆయన అన్నారు. ఆయన యాత్రకు వెళ్లినట్టు శ్రీ కాకోర్డ్కర్ కుటుంబ సభ్యులు భావిస్తున్నారని ఆయన చెప్పారు.

జనాఫుడ్‌లో కాని, మరోచోట కాని కన్పించినపుడు శ్రీ కాకోర్డ్కర్‌ను ఎందుకు, పట్టుకొనలేదు? అని శ్రీ హేమ్‌బారువా ప్రశ్నించారు.

శ్రీ హాథీ సమాధానమిస్తూ, పోలీసులు ఆయనను చూడలేదని, కొందరు వ్యక్తులు మాత్రం ఆయనను చూసినట్లు దర్యాప్తులో తేలిందని చెప్పారు.

——:o:——

మూడున్నర లక్షల పన్ను బకాయిమాఫీ

విజయవాడ పురపాలక సంఘంచే

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 16 : పన్నులు వసూలు చేసే సిబ్బంది నిర్లక్ష్యంమూలాన, విజయవాడ పురపాలక సంఘానికి, రూ. 3,45,813లు నష్టం వాటిల్లింది.

కొన్ని యేళ్ల మీద, పన్నుల బకాయిలు వసూలు కానందున, ఆ పురపాలక సంఘం, పై సొమ్ము మేరకు, పన్నులను మాఫీ చేయాల్సి వచ్చింది.

ఈ విన్నయికరమైన వ్యవహారాల స్థితి, ఇప్పుడే విడుదల చేయబడిన 1963—64 సంవత్సర పురపాలక సంఘ నివేదికలో వెల్లడయినది.

పూర్వపు పన్నుల బకాయిలు తదితర రాబడులు, ప్రస్తుతంవసూలు కావలసినవి మొత్తం రు. 1,04,17,611 ఉండగా యిందులో రు. 58,09,260లు మాత్రమే వసూలు చేయటం అయింది.

ఈ స్థితిపై వ్యాఖ్యానిస్తూ యీ నివేదిక, "యిది మెరుగు కావటానికి, గట్టి చర్యలు తీసికోటం అవసరంగా గోచరిస్తున్నది. కార్యదర్శి వెంటనే యింత పెద్ద మొత్తం వసూలు చేసే విలులేకుండా కాలదోషం పట్టటానికి కారకులయిన సిబ్బందిపై తగిన చర్యకు పూనుకోవాలి తీసికొన్న చర్యలను ఫలితాలను ఎప్పటికప్పుడు ఎగ్జిమినరుకు ఎరుక పరచాలి.

ఇంత పెద్ద పన్నుల మొత్తం మాఫీ చేయటం ఎంత వరకు, సమర్థనీయమో కూడా కార్యదర్శి పరిశీలించాలి. ఈ ప్రధాన విషయంలో కార్యదర్శి వ్యక్తిగతమైన ఆసక్తి వహించాలి.

వచ్చే ఆర్థిక సంవత్సరానికి మొత్తం బకాయిలను వసూలు చేయటానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

తీసుకున్న చర్యల గురించి, వాటి ఫలితాలను గురించి, తరువాత నివేదికలో పేర్కొనాలి."

పాకిస్తాన్‌కు తిరిగి పశ్చిమదేశాల తోడ్పాటు

సహాయక సంస్థ సమావేశం జరగక పోయినా గుట్టుగా సభ్యరాజ్యాల వాగ్దానం

వాషింగ్టన్, ఫిబ్రవరి 16 :

పాక్ సహాయక సంస్థ సమావేశాన్ని ప్రపంచ బ్యాంకు గత సంవత్సరం నిరవధికంగా వాయిదా వేయటం జరిగినా ప్రధానమైన పశ్చిమ రాజ్యాలన్నీ గుట్టుగా పాకిస్తానకు భారీ ఎత్తున ఆర్థిక సహాయాన్ని పునః ప్రారంభించినట్లు వెల్లడైనది.

పాకిస్తాన్‌కు ఎంతటిదో నిమిత్తం అవసరికా 5 కోట్ల డాలర్ల సహాయం చేస్తున్నట్లు ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ నిన్న కరాచీలో ప్రకటించారు.

9 దేశాలతో కూడిన పాకిస్తాన్ సహాయ సంస్థ గత జనవరి 1న ప్రారంభమైన ఆర్థిక సంవత్సర కాలానికి సహాయంగా తాము అభివృద్ధిచేసే నిధులను లోగడనే ప్రకటించవలసి ఉన్నది.

భారత్—పాకు సంఘర్షణను పురస్కరించుకుని రెండవసారిగా గత సెప్టెంబర్‌లో ప్రపంచ బ్యాంకు ఈ నిర్ణయాన్ని నిరవధికంగా వాయిదా వేసింది.

ఈ సహాయక సంస్థ సభ్యదేశాలు అప్పటి నుంచి ఎట్టి సహాయాన్ని వాగ్దానం చేయలేదనే సర్వత్రా భావించటం జరుగుతూ వస్తోంది.

సహాయక సంస్థ రాజ్యాన్ని కాపాడుతూనే వాటిలో అధిక భాగం గత కొన్ని నెలలుగా తమ సహాయాన్ని గుట్టుగా ఎవరికి వారు వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

సహాయ సంస్థ నిర్ణయం వాయిదా పడకపోతే తాము ఎంత మొత్తము సహాయం చేసి ఉండేవారో దానిలో అధిక భాగం, వారు అప్పుడు వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు అమెరికాగోధుమల సరఫరా త్వరలో ప్రారంభం

కరాచీ, ఫిబ్రవరి 16 : పాకిస్తాన్‌కు అమెరికా గోధుమల సరఫరా పునరుద్ధరణ విషయమై త్వరలో చర్చలు ప్రారంభం కాగలవని ఉపాధ్యక్షుడు హంఫ్రీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

దిగుమతులకై పాకిస్తానీయ అమెరికా 5 కోట్ల డాలర్లు సహాయం చేయగలదని ఆయన ప్రకటించారు.

వియత్నాంలో అమెరికా విధానం గురించి సభ్య దేశాలకు సబ్జెక్టే నిమిత్తము పర్యటన జరుపుతున్న హ్యూబర్ట్ హంఫ్రీ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో చర్చల అనంతరము సంతకా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

గుణదల ఆస్పత్రి ప్రతిపాదనకు స్వస్తి

శ్రీ శివరామప్రసాద్ ప్రకటన: విజయవాడ ఆస్పత్రిలో పడకలు 400 కు పెంచాలని సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 16 :

కృష్ణాజిల్లా గుణదలలో ప్రభుత్వ ఆస్పత్రి నిర్మించాలనే ప్రతిపాదన ఉపసంహరించుకొన్నట్లు ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి శ్రీ ఎస్ ఆర్ వై శివరామప్రసాద్ యువాళ రాష్ట్ర శాసన సభలో తెలియజేశారు.

ఇ.ఎస్.ఐ. సంస్థవారు తమ ఆస్పత్రిని విజయవాడలో నెలకొల్పడానికి అంగీకరించినట్లయితే, ప్రస్తుతం విజయవాడలోనున్న ప్రభుత్వ ఆసుపత్రిని గుణదలకు తరలించడానికిగల అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించిందనీ, అయితే ఇ.ఎస్.ఐ. సంస్థ ఈ ప్రతిపాదనకు అంగీకరించలేదని శ్రీ శివరామప్రసాద్ తెల్పారు.

రెండువందల పడకలకు పీలున్న విజయవాడలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రభుత్వం ఇదివరకే టి.బి. వార్డు, అవుట్ పేషంట్ వార్డు ఏర్పాటుచేసిందని, మంత్రి చెప్పారు. కాపున ప్రస్తుతం విజయవాడలోని ఆస్పత్రిని గుణదల తరలించే సంకల్పంలేదు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ మైనేని లక్ష్మణస్వామి అడిగిన ప్రశ్నకు మంత్రి పై విధంగా సమాధానమిచ్చారు.

అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, గుణదల లోప్రభుత్వం సేకరించిన 300 ఎకరాలలో భారతీయ వైద్య శాస్త్రానికి సంబంధించిన ట్రాపికల్ స్కూల్ నెలకొల్పవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని చెప్పారు. ఉత్తరాదికి ఇటువంటి పాటశాల కలకత్తాలో ఉన్నందున, దక్షిణ దిశకూడా నెలకొల్పడం సముచితమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

విజయవాడలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని పడకల సంఖ్య 400కు పెంచడానికి సంకల్పించినట్లు శ్రీ శివరామప్రసాద్ తెలియజేశారు. ఈ ఏడాది కనీసం అదనంగా 50 పడకలు ఏర్పాటుచేస్తారు.

శ్రీ ఇ. బలరామరెడ్డి ప్రశ్నకు శ్రీ శివరామప్రసాద్ బదులు చెబుతూ 4వ ప్రణాళికలో గిద్దలూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో 24 పడకలు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు.

లోక్‌సభ నుంచి పి. ఎస్. పి. సభ్యుని బహిష్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : ఎన్నిసార్లు వారించినా లెక్కపెట్టకుండా సభాకార్యక్రమానికి అంతరాయం కల్గించినందుకుగాను పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ ప్రియగుప్తాను లోకసభ సభాపతి శ్రీ హుకుంసింగ్ నేడు సభనుంచి బహిష్కరించారు.

శ్రీ గుప్తా తనవాదాన్ని గురించి కేకలు వేస్తూ, సభనుంచి నిష్క్రమించారు.

కరవుభత్యం పెంపుదల తగినంతగా లేదన్న సవాధాన తీర్మానంపై అర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురి ఒక ప్రకటనచేసి, ఆ ప్రకటనపై సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు యిస్తున్నప్పుడు ఈ సంఘటన జరిగింది.

మంత్రి ప్రకటనపై ప్రశ్నను వేయవలసిందిగా శ్రీ అమరనాథ్ విద్యాలంకార్‌ను సభాపతి కోరినప్పుడు అంతకుముందే ఒక ప్రశ్న వేసివున్న శ్రీ గుప్తా లేచి తన ప్రశ్నకు నిర్దుష్టమైన సమాధానం కావాలని పట్టుబట్టారు.

శ్రీ గుప్తాను కూర్చోవలసిందిగా సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. కాని శ్రీ గుప్తా వినకుండా బిగ్గరగా కేకలు వేయడం ప్రారంభించారు. దానితో ఈ సభ్యుడు ఎప్పుడూ యిలాగే ప్రవర్తిస్తుంటారని, ఆయనను బయటకు వెళ్ళిపోవలసిందిగా ఆదేశించవలసి వస్తుందని సభాపతి హెచ్చరించారు.

అలా జరిగితే బయటకు వెళ్ళిపోవడానికి తాను సిద్ధంగా వున్నానని శ్రీ గుప్తా అన్నారు.

వాషింగ్‌టన్ హనోయ్‌లకు నాసర్ సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి16: ఉత్తరవియత్నాంపై బాంబుల దాడి విషయమై అమెరికా తన విధానాన్ని తిరిగి సమీక్ష చేసుకోవాలనీ అమెరికాను, ఆ విధంగానే అమెరికాతో సంధానాలు జరిపే విషయంలో తన మొండి పట్టుదలను విడనాడాలని ఉత్తర వియత్నాంను యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు కోరినట్లు తెలుస్తున్నది.

వియత్నాం సమస్యలో శాంతి సాధనకై ఉత్తరవియత్నాంపై బాంబుల దాడిని అమెరికా నిలిపివేయటమే తొలిమెట్టు అని విదేశ రాజ్యాలకు వ్రాసిన లేఖలో శ్రీ నాసర్ సూచించినట్లు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు రాయబార వర్గాలద్వారా తెలుస్తున్నది.

గ్రీకు నౌకకు అగ్నిప్రమాదం

బొంబాయి, ఫిబ్రవరి 16 : కొలంబో వెడుతున్న ఒక గ్రీకు నౌక "స్టైబ్రోస్", నిబ్బంది, నేటి మధ్యాహ్నం పోర్టులోని భాగ (హోల్డు)లో మంటలు అరంభం అయి శీఘ్రంగా వ్యాపిస్తూ ఉండటం చేత నౌక పూర్తిగా దీపాల ఆవలిగా వదిలివేసి పోవటానికి సిద్ధం అవుతున్నదని బొంబాయి నౌకాయానమార్గం తెలియచేసే శీఘ్ర సేవకు వర్తమానం పంపించారు.

పాలిటెక్నిక్ సంస్థలు

తెలంగాణాలో ఏర్పాటుకు ప్రభుత్వం యోచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : 4 వ ప్రణాళికాకాలంలో తెలంగాణాలో 4 పాలిటెక్నికులు నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం సంకల్పించిందని విద్యాశాఖమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి యువాళ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

కొత్త పాలిటెక్నికుల స్థాపనపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, నిధులు లభ్యంకావడాన్నిబట్టి — నల్గొండ, కరీంనగరం, హైదరాబాద్, మెదకులోను పాలిటెక్నికులు స్థాపించడాన్ని ప్రతిపాదించినట్లు చెప్పారు. మెదకుప్రజలు విరాళాలివ్వడానికి ముందుకువచ్చారని, కావున ఈ సార్లంటిలో ఒకదానిని 1966—67లో మెదకులో స్థాపించనున్నట్లు మంత్రి తెలియజేశారు.

శ్రీయుతులు పి. ఒ. సత్యనారాయణరాజు, ఎం. లక్ష్మణస్వామి, బి. ధర్మాభిక్షం గారల ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, 1965—66 సంవత్సరంలో మిగిలిన భాగంలో కొత్త పాలిటెక్నికులు స్థాపించే ప్రతిపాదన లేదన్నారు. నెల్లూరుజిల్లా, గూడూరులోగల ప్రభుత్వ మైనింగ్ ఇన్‌స్టిట్యూటును ఇటీవల పాలిటెక్నికుగా మార్చారు. తిరువతిలోని పాలిటెక్నికును విశ్వవిద్యాలయానికి మరేప్రాంతానికీ తరలించే ప్రతిపాదన లేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

66-67 లో రూ. 3 కోట్ల ఖర్చుకు నిర్ణయం: శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 16 :

1966-67 సంవత్సరంలో గ్రామీణ విద్యుదీకరణకు మూడు కోట్ల రూపాయలను ఖర్చుపెట్టాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తిసంస్థ సంకల్పించిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో వెల్లడించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో గ్రామీణ విద్యుదీకరణకు సంబంధించిన అనుబంధ ప్రశ్నలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ ప్రభుత్వానికి నిధులు కొరతగా ఉన్నందువల్ల కొత్త గ్రామాలకు 1966—67లో విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే సంకల్పం లేదన్నారు.

విద్యుత్ పరికరాలు తగినంతగా లేనందున, కొన్ని ప్రాంతాలలో గ్రామీణ విద్యుదీకరణకు కేటాయించిన నిధులను వేరు పనులకు మళ్లించిన విషయం ప్రభుత్వానికి తెలుసునా? అని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నించారు.

దానికి ముఖ్యమంత్రి జవాబిస్తూ అటువంటి సంఘటనలు ప్రభుత్వం దృష్టికి రాలేదన్నారు.

అంతకుముందు శ్రీ పి. రాజగోపాలనాయుడు అడిగిన ముఖ్య ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ బోదిరెడ్డిపల్లి, కుమ్మరి, జాల్లపేట, తవదపల్లి, సముద్రపల్లి, మండిపేట, కొట్యూరుగ్రామాలకు (పిత్తూరు జిల్లా పలమనేరుతాలూకా) విద్యుచ్ఛక్తిని సప్లయిచేసే విషయమై ప్రభుత్వం ఆయా గ్రామాలలో సర్వే చేసినదని, గ్రామస్థులు అవసరమైన భోగట్టాను అందజేయనందువల్ల ఒక్క సముద్రపల్లి తప్ప మిగిలిన గ్రామాలకు పథకాలను రూపొందించిడం జరగలేదని చెప్పారు.

ఏయే గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసేది విద్యుచ్ఛక్తి సంస్థ ఈ ఏప్రిల్‌లో నిర్ణయిస్తుందని ఆయన చెప్పారు.

విద్యుత్ బోర్డు కార్మికుల వేతనాల్లో 80% కరువుభత్యం విలీనం

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16: కార్మికుల కరవుభత్యంలో 80 శాతమును, వారి ప్రాథమిక వేతనాలలో విలీనం చేయటం జరగాలని ప్రభుత్వం ఉత్తరువు చేసిందని నేటి ఉదయం ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి శ్రీ పి. వి. రమణ అడిగిన ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు. ఈ ఉత్తరువు విద్యుచ్ఛక్తి పనివారలతో పాటు అనేక శాఖలకు చెందిన పనివారికి వర్తిస్తుందనిముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిమండలి 1965, ఆగస్టు 28 వ తేదీన జారీ చేసిన పత్రం ద్వారా ఈ ఉత్తర్వును కార్మికులకు వర్తింపచేసిందని, ముఖ్యమంత్రి అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి మంత్రులు తదితర ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వఖర్చు మీద అభివృద్ధి పాలసీలను తీసుకొనే విషయం ప్రభుత్వం యిదివరకే పరిశీలించిందని శ్రీ ఎ. సర్వేశ్వరరావు, శ్రీ వి. సత్యనారాయణలకు తెలియజేశారు. ప్రభుత్వ పథకాల నిర్వహణకు గాను పరిపాలనలో ప్రయోగం చేయవలసిన ఉద్యోగులు ప్రభుత్వ ఖర్చు పైన పరిపాలన ప్రమాదాలకు సంబంధించిన భీమా చేయబడుటకు అర్హులని పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని డా. చెన్నారెడ్డి లూ పందర్భంలో తెలియజేశారు.

సంతోష్ ట్రోఫీ సెమీఫైనల్స్‌లో ఆంధ్ర విజయం

క్విలన్, ఫిబ్రవరి 16 : ఇక్కడ జరిగిన జాతీయ సంతోష్ ట్రోఫీ సెమీఫైనల్స్ ఫుట్‌బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు సర్వీసెస్ జట్టును 3—0 స్కోరుతోపోడించింది.

దక్షిణ రైల్వే - గుంతకల్

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన గుంతకల్ డివిజన్ తాలూకు స్టేషనులయందలి లోకో యార్డులలో 1—4—1966 తేదీనుండి 31—3—1967 తేదీవరకుగల 12 నెలల కాలములో బూడిదపోగుపెట్టుటకు మరియు మసిబొగ్గు యేరు పనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లను సీలువేసిన కవర్లలో, నిర్ణీత ఫారములలో మాత్రమే దాఖలు చేయవలెను. సదరు టెండరు ఫారముల ఖరీదు క్రింద రు. 5— (అయిదు రూపాయలు మాత్రము— ఈ సొమ్ము యేస్థితిలోగాని తిరుగు జమరాదు) డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్లు వారికి చెల్లించి, పొందిన రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణరైల్వే, గుంతకల్లు వారికి దాఖలుపర్చి లూ ఫారములను పొందవలెను.

3. టెండర్లు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము ఆయా పెద్దలకు యెదురుగా తెలుపబడియున్నది. ఈ ధరావత్తు సొమ్మును డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్లువారికి తేది 10 మార్చి 1966 మధ్యాహ్నము 2—00 గంటలలోగా చెల్లించవలెను.

పెద్ద పేరు	ధరావత్తు సొమ్ము
	రు.
గుంతకల్లు (బి.&ఎం.)	1,500/—
హొస్పేట (బిజి&ఎం.)	500/—
నంద్యాల	600/—
ధర్మవరం	500/—
పాకాల	500/—
రాయచూరు	600/—
గుత్తి	500/—
నందలూరు	900/—
రేణిగుంట (బి.&ఎం.)	1,000/—

4. డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణరైల్వే, గుంతకల్లు వారికి టెండర్లను 10—3—1966 తేది మ. 5—00 గంటలలోగా దాఖలు చేయవలెను.

5. టెండరు ఫారములను పోస్టుద్వారా సంపుటకై సంబంధిత మనియార్డర్లను 1—3—1966 తేది మ. 3 గంటల తరువాత డివిజనల్ పే మాస్టర్‌వారు అందుకొనరు. కనీస్వయముగా పాలనము కొనబడినవారు టెండరు ఫారము జారీదును ఫి—3—1966 తేది మధ్యాహ్నం 12 గంటలవరకు డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్ వారికి చెల్లించి పొందవచ్చును.

6. టెండర్లతో ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చవలెను.

7. టెండర్లు 10—3—66 సా. 5—00 గంటలకు అప్పటిలో హాజరై యుండు టెండర్లు లేక వారి అధికారముగల ప్రతినిధుల యెదుట డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) దక్షిణరైల్వే, గుంతకల్లువారి ఆఫీసునందు తెరువబడును.

8. డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, గుంతకల్లువారు యే టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని, ఎట్టి కారణములు తెల

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. మాఘ బ॥ ద్వాదశి 1966 సం. ఫిబ్రవరి 17 గురువారం

గురు॥ ద్వాదశి : వ. 8–50; ఉ.సా. : వర్జ్యం: వ. 1–50 మొదలు 3వరకు వరకు,

1966 సం. ఫిబ్రవరి 18 శుక్రవారం

శుక్ల॥ త్రయోదశి : వ. 11–16 ఉ.సా. వ. 7–45; వర్జ్యం: వ. 12–15 మొదలు 2–3 వరకు

ఆంధ్రపత్రిక

ఒడలేయని యోరిరించిన
నభవర యుత్రియము తన మనంబునకను దా
పారంబుకు నవి పేయుకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము

శ్రీ విశ్వావసునామ సం. మాఘ బ॥ ద్వాదశి
గురువారం

రైల్వే బడ్జెట్టు

—:o:—

కొన్ని రకాల వస్తువుల రవాణాపై మూడు శాతం సర్‌చార్జీ విధింపు తప్ప రైల్వే బడ్జెట్టులో క్రొత్త ఏమీ లేదు. రైలు టిక్కెట్ల చార్జీలు పెంచి లేదు, ఇంకా క్రొత్త రైలు మార్గాలు వేస్తామంటే అప్పుడు ఈ బడ్జెట్టులో క్రొత్త విషయాలు అంటూ ఉన్నట్లు చెప్పగోసేవాళ్ళం. కాని ఈసారి రైల్వే మంత్రి ప్రయాణ చార్జీలు పెంచలేదు. ఇందుకు కారణం వుంది. ముందు ఎన్నికలు రాబోతున్నాయి. అదీకాక రేపు 28 న జనరల్ బడ్జెట్టును ప్రతిపాదిస్తున్నారు. అందులో క్రొత్త పన్నులు వుండవచ్చు. ఆ భారము, ఈ భారము అనవసరమని ప్రభుత్వం అనుకొని వుంటుంది. కాబట్టి ఇక్కడ విధింపులు తక్కువ చేయటం శాక సీజను టిక్కెట్ల ధరలు కొంతవరకు తగ్గించటం కూడా జరిగింది.

పోతే, క్రొత్త రైలుమార్గాల విషయంలోనే రైల్వే శాఖ ఆలోచన సవ్యంగా లేదు. ఇక్కడ ఈ శాఖవారు ప్రణాళికా సంఘం నియమించిన తకర్‌లోక్ సింగ్ సంఘం సూచనలు బట్టి ఇటువంటి ఆలోచనకు వచ్చి వుంటారు. కాని ఇక్కడి దేశంలో రైలు మార్గాల విషయంలో వెనుకబడివున్న ప్రాంతాలను గురించి ఆలోచన చేయకపోవడం ఎంత మాత్రం ఉచితంగా లేదు. ఆంధ్రప్రదేశ్ వున్నదంటే ఇక్కడ రెండు మూడు పెద్ద రైలు మార్గాలు- అవి కూడా ఎక్కడి నుంచి ఎక్కడికో పోయేవితప్ప వున్న వాటినికిలిపే అడ్డదారులు లేకపోవడంవల్ల రాష్ట్రం అనేక రకాల ఇబ్బందులకు లోనుకావలసి వస్తున్నది. పైగా రాష్ట్రం అభివృద్ధి కూడా దెబ్బతింటుంది ఇప్పుడు నాగార్జునసాగర్ పూర్తియై దాని క్రింద సాగులోకి వచ్చే నేలలు నంటకు తిరిగాయి అంటే అప్పుడు ఈ వున్న రెండు మార్గాలలో సరకుల నడిపటం కష్టమైపోతుంది.

ఇట్లా కాక ఆంధ్రప్రదేశ్‌లో సరైన రోడ్లు రాష్ట్రం అంతా చక్కగా కలుపుతూ వున్నవి వున్నాయా అంటే అవి కూడా అట్లే లేవు ఇప్పుడు అందుకు పూనుకోవాలి ఆ పనులు జరిగేలోపల రైలు మార్గాలను నిర్మించవచ్చు. అయితే రైల్వే శాఖవారి ఆలోచన దేశంలో ఇటువంటి అవసరాలను బట్టి కాక తెలివితక్కువ అవసరాలను, కారణాలను బట్టి నడుస్తున్నది అందువల్లనే ఒక్కొక్క సందర్భంలో వారి ఈ ఆలోచనలు అభివృద్ధికి ప్రతిబంధకాలుగా కన్పిస్తూ వుంటాయి

రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ కృపాల్ సింగ్ ఈ లోపాన్ని ఒక విధంగా వివరించారు. 1966–67 రైల్వే బడ్జెట్టులో మూడవ ప్రణాళిక తాలూకు పనుల నిగుళ్ళను మాత్రం చేపట్టడమే కర్తవ్యమనుకున్నాము, గాని నాల్గవ ప్రణాళికలో అనుకొన్న క్రొత్త మార్గాల తాలూకు పనులను ఇందులో చేర్చలేదన్నారు. ఇది ఈ బడ్జెట్టుపై ఆంధ్రప్రదేశ్ వంటి వెనుకబడిన రాష్ట్రాలవలనకాగలవిమర్శలను తట్టుకోడానికిఅనినమాటలయినా అయివుండవచ్చు; లేదా ఆయన అంటున్నట్లు 1966–67 సంవత్సరం తాలూకు పనులను గురించి ఇప్పుడు పెట్టుకున్న ఆలోచనప్రకారం చెప్పిన మాట అయినా అయివుండవచ్చు. ఇందులో ఈ ప్రకారం ఆయన ఈ మాట అన్నా, బడ్జెట్టు ప్రసంగములో రైల్వే మంత్రి ముందు ముందు వెనుకబడివున్న ప్రాంతాలలో క్రొత్త రైలు మార్గాల నిర్మాణాన్ని గురించి ఆలోచనలు జరుగుతున్నట్లు చెప్పి వున్నా అది ఒక పద్ధతిగా వుండేది.

నాల్గవ ప్రణాళిక ఇంకా నికరంకాలేదు. అందులో క్రొత్త రైల్వేల నిర్మాణాన్ని గురించి ఏమి ఆలోచనలు జరుగుతున్నాయో తెలియదు. కాని ఇప్పుడు జరుగుతున్న ఆలోచనలను బట్టి చూస్తే క్రొత్త రైలు మార్గాల ప్రవక్తి అందులో అంతగా వుండకపోవచ్చునని అనిపిస్తున్నది కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ వ్యవహారంలో శ్రద్ధతో పనిచేయకపోయినట్లయితే జరిగిన మూడు ప్రణాళికలలో వతుగానే నాల్గవ ప్రణాళికలోగూడా మన రాష్ట్రానికి క్రొత్త రైలు మార్గాలు అంటూ తలబెట్టబడకపోవచ్చు.

హిందీ భాషేతర ప్రాంతాలలో సంస్కృత భాషాబోధన

కేంద్ర సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : హిందీభాషేతర ప్రాంతాలలో ప్రాథమికవిద్యాదశ అనంతరం హిందీతోపాటు సంస్కృతం కూడా బోధించాలని, పరీక్షాపత్రాలు రెండింటిలోను చెరిసగం మార్కుల నిష్పత్తిలో వుండాలని నేడిక్కడ డాక్టర్ కరణసింగ్ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర సంస్కృతబోర్డు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

వీటితోపాటు ఇంగ్లీషును, ప్రాంతీయ భాషను కూడా బోధించాలని సూచించింది.

సంస్కృతం అధ్యయనానికి ఉన్నత పాఠశాలలు నెలకొల్పాలని కూడా ఈ బోర్డు రాష్ట్రప్రభుత్వాలకు సిఫార్సు చేసింది.

—:o:—

బ్రిటన్‌లో తయారైన కొత్తరకం జట్ విమానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : కొత్త బ్రిటిష్ జట్‌విమానం ఒకటి ఫిబ్రవరి 20, మార్చి 1వ తేదీల మధ్య భారతదేశ విన్యాస ప్రదర్శన నిస్తుంది.

79 మందివరకు ప్రయాణికులను గాని పోగల ఈ విమానం పైకాంబోయిపోతుంటుంది. దీని గరిష్ఠ ప్రయాణవేగం గంటకు 200 మైళ్ళు.

ఈ విమానం తన ప్రయోగదశలను ముగించటమేకాక తక్కువలో తక్కువ 50 వేలమైళ్ళ ప్రయాణంచేసినదని బ్రిటిష్ వార్తాసంస్థ ప్రకటన తెలిపింది.

—:o:—

దక్షిణాఫ్రికా విద్యార్థులకు ఉపకార వేతనాలు

జ్యోరజ్యనుంచి, ఫిబ్రవరి 16 : దక్షిణాఫ్రికా వాసులు భారతదేశంలో చదువుకొనేందుకు మరికొంత ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్లు భారత్ ప్రకటించింది.

మనదేశంలో భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి ఏథాంగ్‌కు ఒక లేఖ వ్రాస్తూ, భారత నిర్ణయాన్ని తెలియజేశారు. దీనికై భారత ప్రభుత్వానికి ఏటా 36 వేల రూపాయలు ఖర్చు అవుతుంది.

7వ తరగతి పరీక్ష బెడద

7వ తరగతికి ఈ సంవత్సరాంతంలో ఆయిగా మారి పెంపులకుముందు రాష్ట్రంలో ఒకే పద్ధతి పెట్టబడినట్లుఉపాధ్యాయవర్గములోతీవ్ర లగజ్యప్తికనిపిస్తోంది. తరగతిర్తులజయప్రదం కాగలదని కూడ వారికి సమ్మతం కలగడంలేదు.

ఇందుకు కారణాలు వివరించగా "ఇప్పటి ఇప్పుడు సమయం ఏది ? మొన్నటే అనగా ఈ ఫిబ్రవరినెలలోనేకదా ఇంగ్లీషుభాషా పాఠ్య నిర్మాణానికి సంబంధించిన అదనపు పాఠ్య గ్రంథం అందజేయబడింది" అని ఉపాధ్యాయులు అనేకులు ఆంధ్రపత్రిక ప్రతినిధిని ప్రశ్నించారు.

ఈ సంవత్సరం 7వ తరగతి విద్యార్థులకు ఒకే పరీక్ష ఉంటుందని ఖండితంగా ఇంతవరకు అధికారపూర్వకంగా వారికి ఉత్తర్వు రానేలేదు. పత్రికలలో ఇటీవల చూడటం, అయిదారు రోజులక్రింద విద్యాశాఖ డైరెక్టరు ఇప్పుడు సభలో ప్రకటించింది మినహా మిగిలినట్లుగా వారికి ఇంతవరకుముందు స్పష్టంగా తెలియదట. పైగా వారంరోజుల ఈ సంవత్సరం ఉండబోతే భావంతోనే ఇంటలకు ఉంటున్నారట.

ఈ పరీక్షా స్వరూపంమాత్రం తమకు బాగా పడుతుంటేచున్నారు. పాఠ్యగ్రంథాలు అసేం అవసరాన్ని పిల్లలు చేయబడ్డాయని కొన్ని గ్రంథాలు ఆరు వెలు గడిచిన తర్వాతగాని అందజేయలేదని, ఇంకాకొన్ని గ్రంథాలు హార్డ్‌కవర్‌లో దొరకటమేలేదని కొన్ని పాటశాలలవారు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు. కొన్ని పాఠ్య గ్రంథాలు సంవత్సరం మొదట్లో అందినా వాటికి 'ఇదమిద్దమైన సిలబస్' ఏమీ అందజేయలేదట. అందువల్ల ఒక్కొక్క పాటశాలలో ఒక్కొక్క పరుసవగ్రంథంలో పాఠాలు చెబుతున్నారట. సులభమైన పాఠాలు ముందు కష్టమైనవి తరువాత చెబుతున్నారట. పాఠాలు కటినంగా ఉండటం ఆ పిల్లలు పిల్లల స్థాయికి ఎక్కువగా ఉండటం, ఉపాధ్యాయులుకూడ గత సంవత్సరం 7వ తరగతికి సులభపాఠాలు చెప్పటంతో ఈ సంవత్సరం తరగటినపాఠాలు చెప్పటంకూడా కష్టంగా ఉండటం, పిల్లనిజి మూలంగా పూర్తి కావాల్సిన పాఠాలు పూర్తి చేయగలమా అనే సందేహంలో ఉన్నారు.

1. ఇంగ్లీషు : ఈ ఫిబ్రవరిలోనే పబ్లిమెంటరీ గ్రంథం రావటం, కాంపోజిషన్‌కు, గ్రామర్‌కు ఇదమిత్థమైన గ్రంథాలుగాని, మోడల్ పాఠాలుకాని లేవు. నావడిలేక్కు పాఠ్య గ్రంథం ఏదీ నిర్ణయంగాలేదు. వివిధ పాటశాలలు వివిధ పాఠ్య గ్రంథాలను ఏర్పాటుచేసుకుని అందులో కొన్ని పాఠాలను కొన్ని కంటస్థంచేయాల్సినవిగా నిర్ణయించుకొన్నారు. అందువల్ల అన్ని పాటశాలలు కలిసి ఒకే పరీక్షపెడితే కష్టంగా ఉంటుంది.

2. లెక్కలు : నిర్ణయించిన పాఠ్య గ్రంథంలో చెప్పవలసిన విషయం ఎంతో విస్తరించి ఉంది. బోధించవలసినది విశేషంగా ఉన్నది. వివిధ విషయాలుగా నిర్ణయించి ఆ విషయాలకు సంబంధించిన లెక్కలు ఆ పాఠ్యగ్రంథంలో ఇవ్వటంలో ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క ప్రశ్న ఉండినగాని, ఒకే తరగతికి చెందిన అని కొన్నైనా ప్రశ్నలు లేవు. 7వ తరగతి చదువు విద్యార్థులకు అభ్యాసం మరీతంగా కావాలి. ఒకే పద్ధతి లెక్కలు అనేకంగా చేయించాలి. ఆ విధంగా విద్యార్థులు చేసే విధం తెలియవలసి చేయటంలో లోపిస్తారు. అందువల్ల అభ్యాసం ఎక్కువగా కావాలి. పాఠ్య గ్రంథంలోనే ఒకే పద్ధతి లెక్కలు పెట్టబడలేదు. ఒకటిమాత్రమేఉన్నది.అందువల్ల విద్యార్థులు సరిగా అభ్యాసంచేయలేకపోయారు.

3. ప్రాంతీయ భాషలు : 1వ భాగానికి రెండవ భాగానికి విద్యేం పాఠ్యగ్రంథాలు లేవు. ఒకే గ్రంథంలో రెండు పాఠాలు 1వ భాగానికి చెందినవి. గణితం పాఠాలు రెండవ భాగానికి చెందినవి నిర్ణయించబడ్డాయి. రెండుభాగాలలోను విద్యభాగం నిర్ణయభాగంమాదా ఉంది. ఈ రెండు విభాగాలుదేని అధారంగా పేపర్లు తెలియుట.

అందువల్ల బోధన పద్ధతిలో కొంత తికమక పెట్టగలిగింది. వ్యాప్తి లేదు, వ్యాకరణం విషయంలో పాఠ్యగ్రంథాలు పేపేలేవు.

4. సోషలోజీడిస్ : పాఠ్యగ్రంథాలు చాలా అవసరంగా వున్నాయి. విద్యార్థులు పేపేలుగా ఉన్నారు. చిన్న పదమున్నవారికి విద్యార్థులు చేయటం కుదుటటంలేదు. వి ంధ పుధాలయిపోతున్నది. పాఠ్య అంశాలు ఎక్కువగా ఉన్నాయి.

5. సైన్సు : ఎక్కువ పాఠాలు, అందులో కొన్ని పాఠాలు మరీ ఎక్కువగా ఉన్నాయి.

6. హిందీ : ఇదివరకు మామూలే క్లాసు పరీక్షకాదా అనే దృష్టితో పాఠ్య గ్రంథం లోపే కొన్ని పాఠాలనే చెబుతున్నారు. పాఠాలు మరీ కఠినంగా ఉన్నాయి.

ఈ విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సైనవిషయాలన్నీ అంశాలు పరిశీలన చేయాల్సిన అవసరము ఎంతైనా కనిపిస్తోంది

గత వారం విద్యాశాఖ డైరెక్టరు ఇప్పుడిక్కడ వచ్చినప్పుడు ఈ ఒక సమావేశ పరిక్షాప్రశ్నం ఒకటి అన్ని విద్యాసంస్థలకు ఈ నెలాఖరులోగా పంపుతామని చెప్పారు. ఆ ప్రశ్నావళిపై వివిధ విద్యాసంస్థల అభిప్రాయాలు, సూచనలు కోరుతాం అన్నారు. వారంరోజు ఆ సూచనలు చేసిన తర్వాత, ఆ సూచనలను అనుసరించి తగిన మార్పులుచేసి, పరీక్షాప్రశ్నపత్రం తయారు చేసి, అవి అమ్మవేసి వివిధ పాటశాలలకు పంపటం ఇప్పుడ్లో సాధ్యమా అనివారు అంటున్నారు. ప్రభుత్వంలో అడుగడుగునా జరిగే ఆలస్యం వారి సంజేపాలు ప్రోత్సాహం ఇస్తోంది. అందువల్ల డైరెక్టరు ఇన్ని చెప్పినా ఇంకా ఈ పరీక్షలు ఈ సంవత్సరం ఉండవులే అనే అభిప్రాయం ఉపాధ్యాయవర్గాలలో బాగా వ్యాప్తంలో ఉంది.

ఇదివరకే తయారుచేయించి సంవత్సరం మొదట్లోనే అన్ని విద్యాసంస్థలకు సప్లయి చేసి ఉన్నట్లయితే, దాన్ని ఆధారం చేసుకొని ముందుగా పిల్లలను తర్ఫీదు చేసుకుని ఉండే వాళ్లం అని ఉపాధ్యాయులు అంటున్నారు.

ఇప్పటి 7వ తరగతి విద్యార్థి ఒకటవ తరగతి చదువుతున్నప్పుడే ఈ సమస్యను విద్యాశాఖవారు ప్రవేశపెట్టినా ఒకే పరీక్షకు పోయే మొదటిదశగా ఈ సంవత్సరమే కాబట్టి 7వ తరగతి బోధించే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కొంత కష్టపడుతున్నారు. గత సంవత్సరం 7వ, తరగతికి ఎంతో సులభంగా బోధించి ఈ సంవత్సరం ఇంత కష్టపడేవి బోధనకు వారు అలవడుతలేదు.

ఈ ఆయోమయం అంతా ఈ సంవత్సరం గడిచిపోయేదాని ముందుగా పూహించుకోల్లేదికాదు. అందువల్ల విద్యార్థులేకాక, ఉపాధ్యాయులకు కూడా అంతకన్నా కష్టంగానే ఉంది. 11 సంవత్సరాలలో భయపడు చెప్పిన విద్య ఈ సమస్యలు విద్యా సంవత్సరాలకంటే 10 సంవత్సరాల లోనే సమస్యలు వస్తాయి. అందువల్ల విద్యార్థి అదనపు భారం మోయాల్సి వస్తోంది, ఉపాధ్యాయులు కూడా అదనపు విద్య బోధించవలసి వస్తోంది. పూర్తి చెప్పుకోవటంలో ప్రయోజనంలేదు. విద్యార్థి అర్థం చేసుకుంటున్నాడా లేదా అని కనుక్కోవటం చేయవలసి ఉంటుంది. అందువల్ల ఒక్కొక్క పాటం చెప్పటానికి ఎక్కువ సమయం తీసుకుంటోంది. పాఠాలు కటినంగాను ఎక్కువ సంఖ్యలోనూ ఉన్నాయి. అంతేకాక పరీక్షా సమయంలో పాఠ్య గ్రంథాలు అందలేదు. పైపెచ్చు అదనపు పాఠ్య గ్రంథం ఈ నెలలోనే అందింది. అదుపుమాలంగా బోధించవలసిన పాఠాన్ని పూర్తిగాకపోవచ్చు. విద్యార్థులు సరిగా పాఠాన్ని చేసుకోకపోవచ్చు. అనగా పాఠం చేసుకొన్నవి వరిగా నెమరువేసుకోటానికి అవకాశంలేదు.

పిల్లవాడికితోడు పేరు ఏమైనా పడ్డాడు పరీక్ష అంటే మాగిసిపోగా భయం ఉండటం సహజం. అంతేకాక ఏ విద్యార్థి అదనపు చదువుతున్న పాటశాలలోకాక ఇంకో పాటశాలలో పరీక్షకు హాల్టికెట్‌లో తెలియదు. పరీక్షలలో జరుగుతున్న అవినీతిరహిత సంఘటనలు దృష్ట్యా ఆధికారులు విద్యార్థులకు వేరు విద్యాలయాలలో పరీక్షపెట్టినా పెట్టవచ్చు. పిల్లవాడి ఇలా అలోచించటానికి అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రతివారు ఉన్నత చదువులు ప్రాముఖ్యత సమవలేదు 7వ తరగతిలో కొంత పరిపక్వమైన విజ్ఞానం విద్య అభివృద్ధి అవుతుంది. దాన్ని ఆదారం చేసుకుని పరీక్షైనా అవలంబించుకోవచ్చు అని స్థూలంగా డైరెక్టరు గారు వివరించటం జరిగింది. కాని ఆ 'పరీక్షైనా అవలంబించుకోటానికి అవకాశాలేమున్నాయో వివరించబడలేదు. ఆ తరగతి విద్యార్థుల వయస్సు అతి లేత వయస్సు. ప్రతిగ్రామంలోను విద్య అభివృద్ధి జరగవలసి అది. ఆ తరగతి దాటింతరువాత గ్రామాలలోగాని, అనేక చిన్న పట్టణాలలోగాని పరీక్షైనా అవలంబించుకోటానికి అవకాశాలు ఏమి ఉన్నాయి ? తల్లిదండ్రులను విడిచి ఇతర తావులలో ఉండి చదువుకోగల వయస్సా అది? వీరి చదువుకోసం తల్లిదండ్రులు తమ గ్రామాలలో వదిలివేసి పెట్టుకుని అలా అవకాశాలున్న ప్రాంతాలలో పిల్లల్ని కనిపెట్టుకుని ఉండటానికి అవకాశం ఉందా ? ఇన్ని ఆలోచించాల్సిన అంశాలుగానే కనిపిస్తున్నాయి. కాని ఏమైనా విద్యావిధానంలోనికతకలకి ప్రతినిముషానికి పెచ్చు మార్పులతో విద్యార్థులతల్లిదండ్రులుమాత్రం విసిగిపోతున్నారు.

పార్లమెంటరీ కార్యదర్శుల ప్రమాణస్వీకరణం

ప్రధాని ఇందిర నిర్వహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమితులైన నలుగురు సభ్యులచే ప్రధాని ఇందిర నేడు, ప్రభుత్వం రహస్యాలు చెప్పుకుని, ప్రమాణస్వీకారం చేయించారు.

వారి పేర్లు ఇవి : డాక్టర్ (శ్రీమతి) సరోజినీమహిషి, కుంజిత్తి శంకర్, శ్రీ భానుప్రకాశ్ సింగ్—కార్యదర్శులుగా శ్రీ ఎస్.సి. జమీర్—విదేశ వ్యవహార శాఖ : శ్రీ డి.ఎ.రింగ్, రక్షణశాఖ.

—:o:—

శ్రీమతి సింగ్, మెహదీల ప్రమాణ స్వీకారం

రాష్ట్రపతి భవన్‌లో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : ఉపమంత్రులుగా నియమితులైన శ్రీమతి జహానారా డైనా సింగ్, శ్రీ వయ్యద్ ఉమరుద్దీన్ మీరే రాష్ట్రపతి నేడు ప్రమాణస్వీకారం చేయించారు.

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని ఇందిర, శ్రీయుతులు సి.సి.ఎం. పూనాచా, ఎస్.కె.డేలు హాజరైనారు.

రవాణా, తీర విమానశాఖ ఉపమంత్రిగా శ్రీమతి సింగ్ పదవీస్వీకారం చేశారని, నవీనాయం ప్రకటించిన ప్రకటన తెలుపుతున్నది.

గనులు, ఖనిజాలశాఖ ఉపమంత్రిగా శ్రీ మెహదీ పదవీస్వీకారం చేశారు.

—:o:—

మార్చి ఆఖరులోగా చండీ సంఘం నివేదిక

రాజ్యసభలో నందినీ శతపతి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : అరావాణిపై తమ తుది నివేదికను మార్చి నెలాఖరులోగా సమర్పించగలమని చండీ సంఘం భావిస్తున్నదని, ఇతర వార్తాప్రసార పదుపాయాలపై బడ్జెట్ సమావేశంలోగా నివేదిక సమర్పించగలదని, సమాచార బ్రాడ్‌కాస్టింగ్‌శాఖ సహాయ మంత్రి శ్రీమతి నందినీ శతపతి నేడు రాజ్యసభలో శ్రీ ఎం.పి. భార్గవా ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

లేఖలు

బియ్యం పాలిష్ : రైస్‌మిల్లర్ల సాధకబాధకాలు

అయ్యా,

కేంద్రప్రభుత్వ ఉత్తర్వు కనుగుణముగా రాష్ట్ర ప్రభుత్వము జనవరి 31 నుండి లవంగోనబియ్యపు పద్ధతిగా మిల్లర్లు ప్రభుత్వముకుదావి ఇలుబలకుగాని, సరఫరాచేయు బియ్యం 4 శాతముకంటే పిరిమ్ము పెచ్చు అనుమతులేదని ప్రకటించుట సంతోషించదగిన విషయమే. కాని బియ్యములో సహజంగా కలసియుండు మార, ముక్క, గింజలు, తెల్ల గింజలు, మిలక గింజలువగైరాలకుగానుదాదాపుగా కోత విధింపు రేట్లను పెంచటం శోచనీయం. ఇలా సంవత్సర మధ్యకాలములో కోత విధింపు రేట్లను పెంపుచేయుటలో అసలు సమస్యను ఇంకా జటిలంచేయుటలప్ప వేరు కాదు.

గతములో, బియ్యములో 25 శాతము దుడుక నూక ఉండవచ్చును. దానిని, ఇప్పుడు 20 శాతములకు తగ్గించుటయేగాక, త్రిం టాలుకుపైబడిన ప్రతి ఒక్క శాతమునకు వెనుక 8 పైసలుగాయున్న కోతను, 16 పైసలుగా ఒక్కసారి పెచ్చించుట జరిగినది. ఇలాగే మిగిలిన విషయాలలోకూడ కోత రేట్లను దాదాపుగా పెచ్చించారు. ఇలాచేసి పండుపలన ముందు ముందు మిల్లర్లు ఇప్పు బియ్యము డెపోలలో మందగొడితనం ఏర్పడే ప్రమాదం ఉన్నది.

అసలే జటిలంగాయున్న ఆహార పరిస్థితి ఇలాంటి అనాలోచిత చర్యలవలన మరీ సంకటంకాగల ప్రమాదాన్ని వెంటనే ప్రభుత్వం పరిశీలించాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల ఆహారశాఖలు తమ నిల్లయాలను తక్షణమే పునః పరిశీలన చేసి తగువిధంగాను అచరణయోగ్యముగాను సవరించ కోరుచున్నాను.

(తెనాలి) కె. రోశయ్య (రాష్ట్రము రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి)

• • •

స్టేట్ ఎక్స్‌ప్రెస్ వేళలు

అయ్యా,

ఏప్రిల్ 1 నుండి స్టేట్ ఎక్స్‌ప్రెస్ మరి రామనుండి సా. 6గం. కు బయలుదేరి మరునాడు మ. 1.00 గం. కు హైదరాబాద్ చేరును. హైదరాబాద్‌లో మ. 2—00 బయలుదేరి మద్రాసుకు మరునాడు 10.00 గం. కు చేరునని తెలుస్తున్నది. ప్రయాణము 32 గం.లు అగుచున్నది. విజయవాడకు దక్షిణాన కోస్తా ప్రజలకు హైదరాబాదుకు వెళుగనపోవు బండిలేక బహుఇబ్బందులకు గురి అగుట అందరికీ తెలిసినదే. కాని ఈ ప్రయాణపు వేళలు పీరికి పిమాత్రము ఉపయోగపడవు. ఈ ఎక్స్‌ప్రెస్ రెండువైపుల ఈ ప్రాంతములో పట్టపడి రాత్రి వేళ పోవుటచే ఎక్కేవారు, దిగేవారు ఉండరు. సరళ అందరికీ రాత్రి ఎక్స్‌ప్రెస్‌బస్సులేకల్పుట. ఈవేళలలో గలంలో ఒకసారి ఎక్స్‌ప్రెస్ రైలున నడిపిరి. ప్రజలకు ఈ వేళలు ఉపయోగపడటంవున, రాబడి తగ్గినందున రైల్వే శాఖవారు ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేసినారు. పై వేళలు పద్రాసులో ఉండేవారికి తప్ప కోస్తా ఆంధ్ర ప్రజలకు ఏ విధముగా ఉపయోగపడవు. ఈ స్టేట్ ఎక్స్‌ప్రెస్‌ను హైదరాబాద్‌కు ఉ. 6 గం. కు చేరునట్లు, హైదరాబాదులో సా. 7 గం. కు బయలుదేరునట్లు నడపవలెను. అందువలన వ్యాపారస్థులకు, కోర్టు, ప్రభుత్వపు పనులపీద వెళ్లేవారికి, తలవుల మీద వెళ్లే గుమస్తాలకు ప్రయోజనము కలుగును. హైదరాబాద్‌లో సా. 7 గం.కు బయలుదేరుట వలన తపాలా నేరుగా మరునటి దినమే అందరికీ చేరును. రాత్రి ప్రయాణముచేసి ప్రయాణికులు ఎక్కువ భాగము తమ పూర్లకు ఉదయం చేరగలరు.

ఆంధ్ర కోస్తా ప్రజలకు మోర అన్యాయము జరిగినది. ఇప్పుడు కోస్తా ప్రజలకావలసిన స్టేట్ ఎక్స్‌ప్రెస్ వేళలు, ఢిల్లీ మద్రాసు జి.టి. ఎక్స్‌ప్రెస్ వేళలు కొద్దిగా ఒకే సమయంలో ఉండును. కాని ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణముచేయుటకు 300 మైళ్లు ఉండవలెను. లది కాజీపేట మద్రాసు మధ్య 7 స్టేషనులలో మాత్రము ఆగును. కాబట్టి, స్టేట్ ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ రెండు ఒకే వేళలలో నడపబడు రైల్వేవారికి ఇబ్బంది ఏమి ఉండదు. ఈ ఎక్స్‌ప్రెస్ విషయములో మన ఆంధ్రప్రభుత్వము తగ్గ చర్యలు తీసుకొనవలెనని కోరుచున్నాను. పైన కోరిన వేళలతో స్టేట్ ఎక్స్‌ప్రెస్ నడిపించవలెనని, రైల్వే ప్రయాణికుల సంఘాలు, పుర పాలక సంఘాలు, వాణిజ్యమండలులు, అదితర పుర ప్రముఖులు ఢిల్లీ రైల్వేబోర్డువారికి టెలిగ్రాంలు పంపవలసిని కోరుచున్నాను. రైల్వేశాఖవారు, ఈ లేఖలో సూచించినట్లు స్టేట్ ఎక్స్‌ప్రెస్ వేళలు మార్చెదరని కోరుచున్నాను.

(బంగోలు) ఆర్. రామశర్మ.

—:o:—

బోయింగ్ ప్రమాదం

లోక్‌సభలో మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : గతనెల 24 వ తేదీన మవుంట్‌బ్లాంకు శిఖరంపై కూలిపోయిన ఎయిర్ ఇండియా బోయింగ్‌విమానం కూలిపోవడానికిముందు అకస్మాత్తుగా తన ఎత్తును కోల్పోయిందని కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి ఒక ప్రకటన చేస్తూ, 12.37 గంటలవరకు జెనీవా టవర్ రాడారుతో ఈ విమానానికి సంబంధాలు కలవని, అప్పుడు ఈ విమానం 19000 అడుగుల ఎత్తున మవుంట్‌బ్లాంకుశిఖరానికి దక్షిణంగా అయిదుమైళ్ళదూరంలో కలదని తెలిపారు.

ఇంతవరకు అందిన సమాచారాన్నిబట్టి ఈ ప్రమాదం జరిగిన పరిస్థితులను తెలుసుకోవడం సాధ్యంకాదని, 19000 అడుగుల ఎత్తున వడువిస్తున్న విమానం 15000 అడుగులక్రిందభాగంలో కూలిపోవడం విచారకరమని ఆయన అన్నారు.

ఈ విమానంలో అణువిద్యుత్‌సంస్థ అధ్యక్షుడు హోమి జె. భాభాతోసహా 106 మంది ప్రయాణికులు, ఏడుగురు విమాన సిబ్బంది కలరని ఆయన తెలిపారు.

ఇంతవరకు జరిగిన గాలింపువల్ల ఎట్టి ప్రయోజనం లేకపోయిందని ఆయన అన్నారు.

—:o:—

ఎయిర్ లైన్స్ సిబ్బందిలో క్రమశిక్షణారాహిత్యం

పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బందిలో కనిపిస్తున్న క్రమశిక్షణారాహిత్యం తమకు చాలా బాధకలిగిస్తున్నదనీ, ఆ విషయమై తాము సరియైన దరువు తున్నామనీ, కేంద్ర రవాణా, తీర విమానయాన శాఖామంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి నిన్న లోకసభలో చెప్పారు.

కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ, ఈ విషయమై తాము తమవంతే ఎయిర్ కార్యదర్శి, ఇండియన్ ఎయిర్‌లైన్స్ అధ్యక్షులు అయిన శ్రీ వి. శంకర్‌తో చర్చించి వున్నామని ఆయన చెప్పారు.

పెరుగుతున్న అవసరాలను తట్టేనిమిత్తం ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ మరికొన్ని విమానాలను కొనుగోలు చేస్తున్నదని కేంద్రమంత్రి అన్నారు. ఇందుకోసం వాలుగవ ప్రణాళికలో 49.5 కోట్ల రూపాయలు కేటాయించబడుతున్న విషయం.

—:o:—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : పాలం విమానాశ్రయంలో నిన్న మధ్యాహ్నం వరకూ విమానాల రాకపోకలు నిలిపివేయబడినాయి. కొన్ని నిలిచి తిరిగి రాకపోకలు ప్రారంభం కావచ్చునని ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

7వ తరగతి పరీక్ష బెడద

డిల్లీ విద్యార్థుల ధైర్యసాహసాలు

ఇరువురుదుండగులను పట్టిన వైనం: శ్రీ వాగ్గా ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : నిన్న పట్టుగడిల్లి విశ్వవిద్యాలయం విద్యార్థులు ధైర్యంగా లరిమి యిద్దరు దుండగులను పట్టుకొన్న సంఘటన గురించి కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. వాగ్గా తమ మెచ్చుకలను ప్రకటించారు. వారి వీరోచిత కృత్యం, ఇతర విద్యార్థులకు అదర్శప్రాయం కాగలదని వారు అన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డా. సి. డి. దేశ్‌ముఖుకు ఒక పత్రికా గమనపై ఉత్తరంలో శ్రీ వాగ్గా ఢిల్లీ

66-67 లో పోచంపాడు ప్రాజెక్టుకు రూ. 3కోట్లు

తెలంగాణా ప్రతినిధివర్గం విజ్ఞప్తి: పరిశీలనకు ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి నాయకత్వానగల ఒక ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని పోచంపాడు ప్రాజెక్టుకు హెచ్చుప్రాముఖ్యాన్ని ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు. ప్రాజెక్టును వార్షిక ప్రణాళికాలంలోనే పూర్తిచేయడానికి వీలుగా 1966—67 లో కనీసం మూడు కోట్ల రూపాయలను కేటాయించవలసిందిగా వారు కోరారు.

శాసనసభ్యులు శ్రీయుతులు పి. పరమారెడ్డి, జి. వెంగళరావు, కె. వి. నారాయణరెడ్డి, కరీంనగర్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు, కరీంనగర్ జిల్లాలోని పంచాయతీసమితుల అధ్యక్షులు ఈ ప్రతినిధివర్గంలోవున్నారు.

మూడుకోట్ల రూపాయలను కాలువలు, ఆనకట్ట నిర్మాణం పనులకు ఉపయోగించాలని వారు సూచించారు. 66—67 లో 120 లక్షల రూపాయలు మాత్రమే కేటాయింపు జరగగలదన్న వార్తను గురించి వారు ప్రస్తావిస్తూ, ఇది చాలా తక్కువ మొత్తమని అన్నారు. తెలంగాణాలో పెద్దప్రాజెక్టు అయిన పోచంపాడు ప్రాజెక్టును ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నభావం తెలంగాణ ప్రజలలో వున్నదని వారు పేర్కొన్నారు.

ప్రతినిధివర్గం అభిప్రాయాలతో తాము పూర్తిగా ఏకీభవించినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి, తెలిపారు. ఈ విషయాన్ని అతిశీఘ్రంలోనే సానుభూతితో పరిశీలించగలమని వారు హామీనిచ్చారు.

—:o:—

సహకార సంఘాల సవరణ బిల్లు

శాసనసభలో ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: ప్రాంతీయ సంఘ పరిశీలనకు తిరిగి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టం బిల్లును, (రెండవ సవరణ) నేడు శాసన సభలో సహకారశాఖామంత్రి శ్రీ లోటరామస్వామి ప్రతిపాదించారు. ప్రాంతీయ సంఘంలో క్రొత్త మార్పులు చేశారని అందువల్ల యీ బిల్లు సభలో ప్రతిపాదించటానికి అక్షేపిస్తున్నా [redacted] తెలిపారు. సభ్యుడు యే విభంధన క్రింద యీ ఆక్షేపణను తెలుపుతున్నారో, వివరించవలసిందిగా అధ్యక్షస్థానంలో ఉన్న ఉపసభాపతి శ్రీ వాసుదేవాయకు కోరారు.

శ్రీ వావిలాల సాంప్రదాయాన్నిబట్టి తాము ఆక్షేపణ తెలుపుతున్నామనీ, మద్రాస్ ఆంధ్రలో క్రొత్త విషయాలు వస్తే వేరు బిల్లు ప్రతిపాదించటం అవసరమనీ అన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) యీ వాదనను బలపర్చారు. ఈ విషయమై తమ నిర్ణయాన్ని రేపు తెలుపగలమనీ ఉపసభాపతి తెలియజేశారు. అనంతరం సభ రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా పడింది.

—:o:—

ఆర్. టి. సి. ఉద్యోగుల నిరాహార దీక్ష

వాయిదా తీర్మానానికి సభాపతి నిరాకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15 : ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో నేడు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల నిరాహారదీక్షకు గురించిన వాయిదా తీర్మానానికి తమ అనుమతి నిరాకరించారు.

పార్లమెంటులో నిరాహారదీక్షకు సంబంధించిన వాయిదా తీర్మానమును అనుమతించటం సాంప్రదాయం కాదనీ, అదే విధానం శాసన సభలో కూడా అనుసరించటం జరుగుతోందనీ సభాపతి తెలియ జేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తదితరులు తీర్మానం ప్రతిపాదించటానికి యత్నించి ఆర్. టి. సి. ఉద్యోగుల కోర్కెలను గురించి సభలో మాట్లాడారు.

కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి కార్మికుల వివారణకు ఒక విధానం నిర్దేశించటం జరిగిందనీ, ఆర్. టి. సి. ఉద్యోగుల కోర్కెలను పరిశీలించటం జరుగుతుందనీ తెలియజేశారు.

ఈ విషయంలో తీసికొనబడిన చర్యల గురించి అరోపించవలసిందిగా, సభాపతి కార్మిక మంత్రికి సూచించారు.

—:o:—

బియ్యం మిల్లులకు విద్యుచ్ఛక్తి తగ్గింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 14 : మిల్ యజమానులు శ్రీ దామోదరయ్య మిల్లు మల్లా దిమ్మం మిల్లు యజమానుల సంఘం అధ్యక్షులుగా మన్నారయ్యారు.

రిజర్వులు టి. శివరావు, నరసిమ్హారెడ్డి ఉపాధ్యక్షులనూ, శ్రీ కె. నరసింహారావు కార్యదర్శిగానూ, శ్రీ ఎల్. వెంకటయ్య కోశాధికారిగానూ ఎన్నికయ్యారు.

విద్యుత్ కోత ఉపసంహారం

జులై ఆఖరుకు సంభవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15 : ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలివారు 1965 నవంబర్ 20వ తేదీ మంచి రాత్రి మంతటా విద్యుచ్ఛక్తి వినియోగంపై నిర్బంధం 30 శాతం కోతను ఈ ఏడాది జులై నెలాఖరుకు ఉపసంహరించగలరని ఇక్కడ తెలియవచ్చింది.

నీరు విడుదల చేయడానికి సైఫన్ అమరించడంవల్ల, తుంగభద్ర ప్రాజెక్టు విద్యుదుత్పత్తి చేసే అవకాశం లేక పోయినప్పటికీ, జూన్ ఆఖరుకు కొత్తగూడెం వద్ద 60 మెగావాట్ల కేంద్రం పూర్తి కావస్తుండటం, జూన్, జులై మాసాలలో వర్షాలు బాగా కురిడుగలవని ఆశిస్తున్నందున, కోతను ఉపసంహరించడానికి మండలికి వీలుపడగలదని తెలుస్తున్నది.

కొత్తగూడెం విద్యుత్ కేంద్రానికి వస్తున్న యంత్రాలను పాకిస్తాన్‌లో నిలిపివేసినందున, వాటికి ప్రత్యామ్నాయ యంత్రాలను మండలి వారు కనుగొన్నారు. ఆ కేంద్రం నిర్మాణం పని ఇప్పుడు చురుకుగా సాగుతోంది. వర్షాలు కురియనప్పుడున జులై నాటికి హూక్‌కండ్ ప్రాజెక్టులో విద్యుత్తూదన పెరిగే అవకాశం ఉంది.

విద్యుత్ కోత జరిగినప్పటి నుంచి విద్యుచ్ఛక్తి బోర్డుకు రూ 41 లక్షలకు పైగా నష్టం వచ్చింది. జులై ఆఖరుకు ఈనష్టం రూ 167 లక్షలకు పెరగగలదని భావించ బడుతున్నది.

—:o:—

రేషనింగ్ విస్తరణ ప్రతిపాదన

అవసరమైతే పరిశీలించ గలమని సుబ్బారెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15:సుమారుగా పరిస్థితులనుబట్టి అవసరమైతే, లక్షజనాభా పైబడిన పట్టణాలు, వాటిగల పారిశ్రామిక ప్రాంతాలకు రేషనింగ్ విస్తరించే విషయం రాష్ట్రప్రభుత్వం పరిశీలించగలదని ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి యువాళ రాష్ట్ర శాసనసభలో పేర్కొన్నారు.

జంటనగరాలలోను, విశాఖపట్నంలోను ఇది వరకే రేషనింగ్ ప్రవేశపెట్టారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రభృతులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, రేషనింగ్ ప్రవేశపెట్టడాన్ని సమర్థించారు. గడ్డునెలలో ప్రజలకు ఆహారం లభ్యం చేయడం ప్రభుత్వ బాధ్యత అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. కాపున ఈ సందర్భంలో సాధ్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

లారీ ప్రమాదంలో ఇద్దరి మరణం

ముగ్గురికి గాయాలు : కరీంనగర్‌వద్ద దుర్ఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 14 : కరీంనగర్‌కు మూడుమైళ్లు ఉత్తరంగా కరీంనగర్—జగిత్యాల్ రోడ్డులో ఈ 12 వ తేదీ మధ్యాహ్నం లారీప్రమాదం సంభవించి, 12 ఏళ్లు వయస్సుగల ఒక బాలికసహా ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ముగ్గురు పిల్లలు గాయపడ్డారు.

ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి, దిగువ వివరాలు తెలిశాయి : లారీలో ఒక ముఖ్యమైన కమ్మ లక్ష్మీకరంగా విరిగిపోవటంవల్ల స్టీరింగ్‌పై డ్రైవర్ అదుపు తప్పింది. తత్ఫలితంగా లారీ ఎడమవైపున ముందు, వెనుక చక్రాలు రేకుతో రోడ్డు పంచెన పిట్టగోడను రాసుకుంటూ వెళ్లి, ఎదురుగా వస్తున్నవారిని ఢీకొన్నాయి. వారిలో ఇద్దరు మరణించటం, ముగ్గురు గాయపడటం సంభవించింది.

రాష్ట్రాలలో క్షామ పరిస్థితి వచ్చే నెలల్లో మరీ విషమించే సూచన

లోక సభలో మంత్రి సుబ్రహ్మణ్యం హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మైసూర్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో వర్షాభావానికి గురిఅయిన ప్రాంతాలలో క్షామపరిస్థితి వచ్చే ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మరీవిషమించగలదని కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం లోకసభలో ప్రకటించారు.

విస్తృత ప్రశ్నోత్తరాల సమయంలో ఈ సమాచారం తెలుపుతూ, క్షామపీడితుల సహాయ కార్యక్రమాలు నిర్వహించే నిమిత్తం రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం 20 నుంచి 30 కోట్ల రూపాయలదాకా సంజూరు చేసినదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ బాజే ప్రభృతులు ప్రశ్నలకు సమాధానం చెబుతూ, పైన పేర్కొన్న రాష్ట్రాలలోని మొత్తం 165 జిల్లాలలోను 126 జిల్లాలు క్షామానికి గురిఅయినవాయనీ, ప్రస్తుతం 20 లక్షల 50 వేలమందికి సహాయ కార్యక్రమాలద్వారా జీవనోపాధి కల్పించటం జరుగుతున్నదనీ ఆయన అన్నారు. క్షామపరిస్థితులు ఏర్పడిన ప్రాంతాలలో మొత్తం 5 కోట్ల 22 లక్షలమంది ప్రజలు ఉన్నారు.

సహాయ కార్యక్రమాలద్వారా జీవనోపాధి కల్పించవలసినవారిసంఖ్య 66 లక్షలకు పెరగగలదని భావించటం జరుగుతున్నది.

భారత్‌కు ఆహార సహాయం

డచ్‌సంస్థచే 16 వేల పౌనుల సేకరణ

హేగ్, ఫిబ్రవరి 15 : 'భారతదేశానికి సహాయం' పేరుతో ప్రారంభించిన డచ్ అంతర్జాతీయ సంస్థలు ఇండోనేషియా ప్రాంతాలు బటావియా టూరులో 1,00 వేల గిల్డర్స్ (16 వేల పౌనులు) అందించినట్లు, నిన్న విడుదల చేయబడింది.

200 టన్నుల అహారం, ఫిబ్రవరి 18వ తేదీన హాలులో భారతదేశానికి పంపబడ్డ ప్రతినిధి బృందం తరలిపోతుందనీ, సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపారు.

స్థానికంగానూ ఈ ఉద్యమం ప్రారంభించబడ్డ వార్తలు విన్నామనీ, అన్ని హైస్కూలలో ఒక నెలలోపు స్కూలు విద్యార్థులు కనీసం 65 వేల (3,500 పౌనులు) సేకరించారు.

(లేయిడెన్, ఫిబ్రవరి 15: దేశ రాజధాని హేగ్‌లోని 12వ ప్రాంతాలలో ప్రభుత్వ కార్యాలయాలపై పికెటింగ్ చేయించడం కనుగొనడమే కాకుండా దాదాపు 200 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

అణ్వస్త్ర రహిత దేశాలకు రక్షణ

రష్యాప్రతిపాదనకు భారత్ హర్షం: అణ్వస్త్రనిరోధ ఒప్పందం కుదరాలని జెనీవా సభలో సూచన

జెనీవా, ఫిబ్రవరి 15 :

అణ్వస్త్రాలు లేని రాజ్యాలకు అణ్వస్త్రాల దాడినుంచి రక్షణ కల్పించాలన్న రష్యా ప్రతిపాదనకు భారత్ నేడు హర్షం తెలిపింది.

భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ టి.సి. త్రివేది ఇక్కడ 17 దేశాల నిరాయుధీకరణ సభలో మాట్లాడుతూ, ఈ ప్రతిపాదన అణ్వస్త్రాల వ్యాప్తినిరోధానికి ఒప్పందం సాధించే మార్గంలో ఒక ముందడుగు అన్నారు.

ప్రస్తుత పరిస్థితులపై అణ్వస్త్రరహిత దేశాలు వ్యక్తంచేస్తున్న ఆశంకలను తొలగించేందుకు ఇది తోడ్పడగలదని ఆయన అన్నారు.

ఈ వారంభంలో సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ పంపినసందేశంలో పేర్కొన్న ప్రతిపాదనను ప్రస్తావిస్తూ శ్రీ త్రివేది పై విధంగా అన్నారు. అణ్వస్త్రరహిత దేశాలు (ప్రతిపాదించినట్లుగా మాదిరిగా) అణ్వస్త్ర దేశాలు అమలుజరగగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

అణ్వస్త్రదేశాలు అణ్వస్త్ర పేలుడు పరీక్షలను నిలిపివేస్తూ అణ్వస్త్రాల నిల్వలపై నిరోధిని విధించేలాగు చర్యలు తీసుకుంటూ అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధానికి ఒప్పందం కుదుర్చుకోవాలన్నది ఈ సూచనలో ఒకటి.

అయితే అస్త్రబలాల కంట్రోళ్లు, నిధి మితులు, నిషేధాలు అణ్వస్త్రరహిత దేశాల పైనే విధించే కఠినమైన ఒప్పందంవల్ల ఉపయోగంలేదని దానివల్ల అణ్వస్త్ర దేశాలు అణ్వస్త్రాలను నిల్వచేసుకుని, ఉత్పత్తి పెంచటం చేసేందుకు పరోక్షంగా ప్రోత్సాహమిచ్చినట్లు కాగలదని శ్రీ త్రివేది అన్నారు.

అణ్వస్త్రాలుకల దేశాలు ఇరుగు పొరుగు సంఘంలో చేరకుండా నిరోధించి తమ అణ్వస్త్రాలను విస్తృతంగా ఉత్పత్తి చేసుకోవాలని వాంఛిస్తున్నట్లనీ, ఇది లోగడ మధ్యపాడ లోలు డైన ఒక మొగలాయి చక్రవర్తి తన రాజ్య మంతటా మద్యపానం నిషేధించిన విధంగా ఉన్నదని ఆయన చెప్పారు.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధం ఒప్పందం, ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ అణ్వస్త్రాల విస్తరణకు దారితీయరాదన్న రష్యా పంపిణీదేశాలు వ్యక్తంచేసిన అభిప్రాయంతో భారత్ ఏకీభవిస్తున్నదని ఆయన అన్నారు.

పూర్తి పాక్షిక అణ్వస్త్ర నిషేధం ఒప్పందంపై సంతకం చేయడానికి చైనా వ్యతిరేకించడం, అది అణ్వస్త్రాలను ప్రయోగించడం, భూగర్భ అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం విషయంలో ప్రగతి సాధించకపోవడంవల్లా తీవ్రమైన విషయమని ఆయన చెప్పారు.

జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 15 : అణ్వస్త్రాల అభివృద్ధి తమ భద్రతకుగాని, ప్రపంచ శాంతికి శ్రేయస్కరం కాదని అణ్వస్త్రరహిత దేశాలకు పక్షపాతపడే ఉద్యమానికి అమెరికా అధిక ప్రాధాన్యతనిస్తున్నదని అధ్యక్షుడు జాన్సన్ నేడు ప్రకటించారు.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధానికి కృషిలో క్లిష్టత సమస్యాన్ని మనం సమీపిస్తున్నామని ఆయన అమెరికన్ కాంగ్రెసుకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఇప్పుడు పెక్కు దేశాలకు అణ్వస్త్రాలను ఉత్పత్తిచేసే సాంకేతిక విజ్ఞానం, అంగబలం కలదని, అయితే అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయడం తమ భద్రతకుకాని ప్రపంచ శాంతికి కాని శ్రేయస్కరంకాదని అణ్వస్త్రరహిత దేశాలకు నచ్చజెప్పేందుకు అమెరికా కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

ఇటలీలో భారత్ సహాయ నిధి

ఇంతవరకు 460 వేల స్టెరింగుల సొమ్ము వసూలు

రోమ్, ఫిబ్రవరి 15 : భారతదేశంలో క్షామపీడితులకు సహాయం చేసేందుకు విరాళాలను సమకూరవలసిందిగా ఇటలీ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని గతరాత్రి వరకు 460 వేల స్టెర్లింగులసొమ్ము విరాళాల రూపంలో వచ్చింది.

వాటికన్‌నగరంనుంచి వెలువడే అబ్జర్వేటర్ రోమనొ అనే పత్రిక కూడా విరాళాలను వసూలు చేస్తోంది.

చైనా సేనలచే 40 సార్లు భారత సరిహద్దు అతిక్రమణ

—రాజ్యసభలో శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 :

చైనా సైనికులు 1965 నవంబరునుంచి 1966 జనవరి వరకు 40 సార్లు భారత్ భూభాగంలోకి, సిక్కింలోకి చొచ్చుకొని వచ్చారని రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

సిక్కింలోని 11 సార్లు, పశ్చిమబెంగాల్‌లో 8 సార్లు, అరుణాచల్‌లో 20 సార్లు, ఉత్తర ప్రదేశ్‌లో ఒకసారి చైనాసేనలు అక్రమ పద్ధతులు జరిపినట్టు అయన తెలిపారు.

ఈ అతిక్రమణల సంబంధంలో ఏడు మంది భారత సైనికులు మరణించారని, ఒకరు గాయపడగా తొమ్మిది అయన చెప్పారు. చైనా సైనికులు 62 మంది మరణించినట్లు తెలుస్తున్నదని కూడా అయన వెల్లడించారు.

చైనాకు 'మనోవ్యాధి'

సెనెటర్ ఫుల్‌బ్రైట్ ప్రకటన

న్యూయార్క్, ఫిబ్రవరి 15 : అమెరికా సెనెట్ విదేశ వ్యవహారాలసంఘం అధ్యక్షుడు అన్నారు.

శ్రీ పి.కె.ఫుల్‌బ్రైట్ "న్యూయార్క్ టైమ్స్" పత్రికకు ఇంటర్వ్యూయిస్తూ, కమ్యూనిస్టు చైనా మనోవ్యాధితో బాధపడుతోందని పేర్కొన్నారు.

చైనాకు బాంబులు దొరుకుతాయని, అవి ప్రయోగించకుండా నిరోధించడానికి అమెరికా అధిక ప్రాధాన్యతనిస్తున్నదని అధ్యక్షుడు జాన్సన్ నేడు ప్రకటించారు.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధానికి కృషిలో క్లిష్టత సమస్యాన్ని మనం సమీపిస్తున్నామని ఆయన అమెరికన్ కాంగ్రెసుకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఇప్పుడు పెక్కు దేశాలకు అణ్వస్త్రాలను ఉత్పత్తిచేసే సాంకేతిక విజ్ఞానం, అంగబలం కలదని, అయితే అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయడం తమ భద్రతకుకాని ప్రపంచ శాంతికి కాని శ్రేయస్కరంకాదని అణ్వస్త్రరహిత దేశాలకు నచ్చజెప్పేందుకు అమెరికా కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

ప్రధాని అమెరికా సందర్శన తేదీ

నిర్ణయం కాలేదని స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : ప్రధాని అమెరికా సందర్శించే తేదీ ఇంకా నిర్ణయంచేయలేదని విదేశీ వ్యవహారాలమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఆర్థిక సహాయాన్ని తగ్గించడం విషయమై అమెరికా అధ్యక్షునికి ప్రధాని లేఖ వ్రాశారా అని, అమె అమెరికా యాత్రకు, సహాయానికి సంబంధం ఉన్నదా అని శ్రీ అతుల్ లిమాయే వాజపాయీ ప్రశ్నించారు.

కేంద్రమంత్రిమండలిలో తాను అమెరికా వెళుతున్నానని, సహాయానికీ తన యాత్రకు మధ్య సంబంధం ఉంటుందని తాను భావించటం లేదనీ ప్రధాని ఇందిర జవాబిచ్చారు. తాము అమెరికా అధ్యక్షునికి లేఖ వ్రాసినమాట నిజమేనని, అయితే అందులోని అంశాలు తాము వెల్లడించ దలచలేదని అమె అన్నారు.

ప్రధాని అమెరికా సందర్శించి, జాన్సన్‌తో సంభాషణలు జరిపిన తర్వాతనే, ఆర్థిక సహాయంపై నిర్ణయం జరుగుతుందని, అమెరికా పత్రికలు పొడుగూడ సమాచార సంగీతాన్ని శ్రీ భూపేశ్‌గుప్తా ప్రధాని దృష్టికి తెచ్చారు. ఈ వార్తలనుబట్టి, జాన్సన్‌తో శ్రీమతి గాంధి సంభాషణలు అమెరికాకు సంతృప్తి కలిగిస్తేనే ఆర్థిక సహాయం జరుగుతుందని తెలుస్తున్నదన్నారు.

తాము అమెరికా పత్రికలు చదవలేదనీ, వాళ్లేమి వ్రాస్తున్నారో అదు కనుసరంలేదని ప్రధాని జవాబిచ్చారు.

యుద్ధ వీరులకు స్మారక చిహ్నం

ఢిల్లీలో నిర్మాణానికి ప్రభుత్వ సన్నాహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : స్వాతంత్ర్యం అవరణ అనంతరం, యుద్ధంలో అసువులు బాసిన యోధుల గౌరవార్థం, ఢిల్లీలో ఒక సముచిత స్మారకచిహ్నం నెలకొల్పాలనే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తోంది. రక్షణ శాఖ సహాయమంత్రి, శ్రీ ఎ. ఎస్. కాదిర్, రాజ్యసభలో బుధవారం డా. పూలరేణు గుహ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈ స్మారకచిహ్నం నెలకొల్పుటకు అనువైన ప్రదేశం సూచించమని త్రివిధ బలాధిపతులను కోరగా, వారు ఢిల్లీకాన్ ప్రాంతం నిర్ణయించాలని తెలియ చేశారు.

రక్షణ శాఖ, సమీప గృహనిర్మాణ శాఖల స్థలం కేటాయించవలసిందిగా కోరింది.

—:o:—

రైల్వే బడ్జెట్: వాణిజ్యవర్గాలహర్షం

బొంబాయి, ఫిబ్రవరి 15 : పార్లమెంట్‌లో నేడు ప్రవేశపెట్టిన రైల్వేబడ్జెట్‌పై బొంబాయిలోని పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు చేసిన వ్యాఖ్యలు రెండు విధాలుగానూ ఉన్నాయి. రవాణా ఛార్జీలను పూడు శాతం పెంచడాన్ని గట్యంతరంలేని విధంగా పేర్కొన్నారు. అదే అవసర వస్తువుల రవాణా రేటును తగ్గించినందుకు హర్షం వెలిబుచ్చారు.

ప్రయాణీకుల ఛార్జీలు పెంచనందుకు వీరు సంతోషం వ్యక్తం చేశారు.

స్టీమర్ మార్కెట్‌పై బడ్జెట్ ప్రభావం ఏమీలేదు.

—:o:—

హంఫ్రీ, అయూబ్ సంభాషణలు

కరాచీ, ఫిబ్రవరి 15: అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హ్యూబర్ట్ హంఫ్రీ, పేట రాత్రి పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌తో రెండు గంటలకు సంభాషణలు ప్రారంభించారు. ఇది తమ వియత్నాం విధానానికి పద్ధతులను సంపాదించటానికి అమెరికా అనుసరిస్తున్న మార్గమని సంభాషణ.

ఉభయుల్లో ఉన్నతాధికారులు పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం పెరుగుదాడ లభించగలదని తెలుస్తోంది. అమెరికా సంవార రాయబారి శ్రీ లవిరెల్ హారిమన్‌కూడా ఉపాధ్యక్షుడు హంఫ్రీతో శ్రీ అయూబ్ ఖాన్‌తో సంభాషణల సమిత్రం వచ్చారు.

శ్రీ హంఫ్రీ రేపు ఢిల్లీ బయలుదేరి వెళతారు.

—:o:—

జెనీవాలో కచ్ ట్రిబ్యునల్ సమావేశం

జెనీవా, ఫిబ్రవరి 14 : కచ్‌ప్రాంత సమస్య పరిష్కారానికై ఏర్పాటైన ప్రత్యేక న్యాయస్థానం బుధవారం 16 వ శతాబ్దికి చెందిన టవుర్‌టోలూరోని ఎల్‌హామా సభలో దీని సమావేశమైంది. ఈ సంఘం భవిష్యత్ ఒక సమావేశం మార్చిలో జరగగలదని తెలిపింది.

సమరి ప్రధాన కార్యదర్శి మాంటోవిచిలు సంతకాలు స్టీవెన్ ఫ్యాయిమాన్ న్యాయవాదులు. భారత తరుపున సమర్పకులు శ్రీ ఎస్. పి. పెన్నర్ (జుగ్గస్సూరా), పాకిస్తాన్‌కే సమర్పకులైన ఎం సంతాల్, పాకిస్తాన్ (ఇంటీ)లు ఇరువురూ. ఈ సంఘం ఇప్పటి సమావేశాలు జరుపుతుంది. దీని నిర్ణయాలు భారత్, పాకిస్తాన్‌లు రెండూ నిబంధనలు పాటించాలి.

STERLING-SF-478

ఈ ఫ్లాష్ లైటు స్వాతంత్ర్యంతో ఒకటి. వక్రపుటకము దుర్బేధ్యలైన తాని ప్రతి భాగమును అతి శ్రద్ధగా పరీక్షించడమే మేలకరం పాటించాము. తోడు పాంకేతికంగా మరి మూడదనిన భాగములతో తయారైన మన ఫ్లాష్‌లైటు ఎక్కువకాలము పనిచేస్తుంది ఇందులోనే మీరు ఎనమా ఫ్లాష్ లైటు మీద ఆధారపడవచ్చును.

జనతా ఫ్లాష్ లైటు నుండి మీరు తప్పక...

ఎత్తుకుడు మన్నిక, నిరుపాటి కాంతి రేఖ, శ్రమ లేని పని తనంపొందగలరు

JANTA

గీప్ తయారు

గీప్ ఫ్లాష్‌లైట్ ఇండస్ట్రీస్ లి 28, కాకోర్, అలహాబాద్-1.



మాతృదేశ రక్షణకు, అభివృద్ధికి మీ బంగారాన్ని అర్పించండి. పవిత్రము చేయబడి, పెరుగు పెట్టబడి, పుష్కలపరచబడి మీ బంగారం మీకు 15 సంవత్సరముల తరువాత తిరిగి యివ్వబడుతుంది.

మీ దేశానికి సేవచేయండి - బంగారు బాండ్లు కొనండి

మీరు పెట్టెలో దాచిపెట్టిన బంగారం విరుపయోగము. బంగారు బాండ్లలో పెట్టుబడిగా పెట్టిన బంగారము దేశానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వంవద్ద మీ బంగారం ఉండి అండే యంత్రాంగములకొరకు, ముఖ్య సరుకులకు, రక్షణ పరికరములకు, అత్యంత అవసరమైన విదేశీ మారక ద్రవ్యమన్నమాట.

ప్రశ్నలేమీ అడుగబడవు

మీరు బంగారాన్ని, బంగారు నాణాలను, బంగారు నగలను, బంగారు బాండ్లలోనికి మార్చుకొంటే, మీరు ఆ బంగారాన్ని ఎలా సంపాదించారు అని మిమ్మలను ఎవరూ అడగరు. స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు క్రింద గాని, కస్టమ్స్ రెగ్యులేషన్స్ క్రింద గాని ఎట్టి చర్య తీసుకొనబడదు.

బంగారు బాండ్లనుండి ఆదాయం

మీరు ప్రతి సంవత్సరం 10 గ్రాముల మేలిమి బంగారానికి (ఒక తులం అంటే 11.66 గ్రాములు) రెండు రూపాయల చొప్పున సంపాదిస్తారు. (ఒక కాసు ఎనిమిది గ్రాములు తూగుతుంది). మీ పాతకాలపు నగలపైన యింక యితరము అయిన బంగారు వస్తువులపైన, రాబడిని సంపాదించడానికి ఈ సువర్ణావకాశాన్ని వినియోగించండి.

నగలరూపాలికి పరిహారం

మీరు బంగారు బాండ్లకొరకు ఆభరణములను యిచ్చి ఉంటే, మీరు నగలను చేయించుకొందుకు అయిన మూలికి పరిహారంగా, 10 గ్రాముల మేలిమి బంగారానికి 3 రూ. చొప్పున ఇవ్వబడుతుంది. మీరు బంగారు బాండ్లను బంగారు ఆభరణములను యిచ్చినా లేక ప్రకటించిన బంగారాన్ని యిచ్చికాని కొని ఉంటే, మీకు 15 సంవత్సరముల తరువాత యివ్వబడే బంగారాన్ని మీరు ఎన్ని కారట్ల మేలిమి రూపంలో కైనా మార్చుకొని నగలను చేయించుకొనవచ్చును.

సెక్యూరిటీగా బంగారు బాండ్లు

బంగారు బాండ్లను సెక్యూరిటీగా పెట్టి మీరు బ్యాంకులనుండి సొమ్మును తీసికొనవచ్చును.

పన్నులనుండి మినహాయింపు

బంగారు బాండ్లనుండి వచ్చిన ఆదాయంపై కింది పన్ను విధించబడదు. బంగారు బాండ్లకు సంపదపన్ను వర్తించదు. బంగారు బాండ్లను అమ్ముటవలన వచ్చే లాభాలు పన్నులనుండి మినహాయించబడుతాయి. మొట్టమొదట బంగారు బాండ్లు కొన్న వారికి ఒక సంవత్సరంలో 5000 గ్రాముల వరకు, బహుమతి పన్ను విధించబడదు. (సుమారు 429 తులాలు) 50,000 గ్రాముల వరకు (సుమారు 4,288 తులాలు) బంగారంకలిగిన బాండును మొట్టమొదటిసారి వారసుడి పొందేటప్పుడు ఎస్టేటు సుంకము విధించబడదు.

బంగారు బాండ్లు ఎక్కడ దొరుకుతాయి?

బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, మరియు న్యూ ఢిల్లీలలో ఉన్న రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, మరియు స్టేటు బ్యాంకుయొక్క బ్రాంచీలన్నింటిలోను, దాని అనుబంధ కార్యాలయాలలో బంగారు బాండ్లు దొరకుతాయి.

దేశానికి సహాయంచేయండి

మీ దేశముయొక్కయు, మీకు ప్రియమైన వారి యొక్కయు భవిష్యత్తు, మీరు యిప్పుడు బంగారు బాండ్లలోనికి మార్చుకొనే బంగారపు మొత్తము మీదే ఆధారపడి ఉంటుంది. దేశ సేవారంగంలో పని చేయడానికి మీ బంగారాన్ని వినియోగపరచండి.

ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంచే ప్రకటించబడినది

మీకు ప్రియమైన వారి కొరకు మీ బంగారాన్ని దాచండి

DA-6-2-66

రాష్ట్ర వార్తలు

గుంటూరులో శారదా విగ్రహ ప్రతిష్ఠాపన

శ్రీ శృంగేరి స్వాముల ఆధ్వర్యాన

గుంటూరు, ఫిబ్రవరి 15 : శృంగేరి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు ఈ నెల 9వ తేదీన ఇక్కడ పార్వతీపురంలో భూతనంగా నిర్మించిన దేవాలయంలో శారదా విగ్రహ ప్రతిష్ఠాపనగావించారు. వేలాది భక్తులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్ఠాపన గావించిన అనంతరం స్వాముల వారు గోపురంపైకి వెళ్లి కలశాభిషేకం జరిపారు.

కుంభాభిషేకం తదుపరి స్వాములవారు సంగ్రహంగా ప్రసంగిస్తూ శారదా మాత ప్రతిష్ఠతను వివరించారు. ఆత్మ జ్ఞానసంపాదనే మనలను అజ్ఞానంనుంచి విముక్తిచేయగలదని జగద్గురువులు ప్రబోధించారు. శృంగేరిలో ఆదిశంకరులు శారదాదేవి విగ్రహాన్ని ఏ విధముగా ప్రతిష్ఠించినదీ స్వాములవారు వివరించారు. శాస్త్రాలు, వేదాలలో చెప్పబడిన విధంగా విధులను నిర్వహించి వాస్తవమైన మత జీవనం గడపవలసినదిగా శ్రీ స్వాములవారు ఉద్బోధించారు.

ఆదిశంకరుల ఆలయానికి చేర్చి నిర్మిస్తున్న పెద్ద శాలను శ్రీ వైద్య సుబ్రహ్మణ్య అయ్యర్ శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భములో 10 వేలమందికి అన్నదానం జరిగింది.

శతచండీ మహాయజ్ఞం

విశ్వశాంతి, సౌభాగ్యాల కోసం 10వ తేదీన శతచండీ మహాయజ్ఞానికి జగద్గురువులు ప్రారంభోత్సవం చేశారు.

అంతకుముందు జగద్గురువులచే ప్రారంభింపబడిన మహారుద్ర యజ్ఞం జరుగుతున్నది. మహాశివరాత్రి రోజున పూర్ణాహుతి జరుగుతుంది. సాయంత్రం వేళలో జగద్గురువులు ఉపన్యాసాలు చేస్తున్నారు. పురాణం,దేవీభాగవత పఠనం జరుగుతున్నాయి.

కామ, క్రోధ, లోభ, మద, మాత్సర్యాలకు లొంగవలదని, నిస్వార్థంగా సేవ చేయవలసిందని శృంగేరి పీఠాధిపతి జగద్గురువు శ్రీ శంకరాచార్యులవారు గుంటూరు పురపాలక సంఘం వారు తమకు జరిపిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ ఉద్బోధించారు. మనస్సు చంచలమైనదని, దానిని విధులపైన దృష్టిని కేంద్రీకరించాలని జగద్గురువులు ప్రబోధించారు.

పురపాలక సంఘం తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఎస్. అంకమ్మ స్వాగతవచనం సమర్పించారు.

ఆనవాయితీ చర్చలలో కాలంగడుపకుండా భగవంతుని పేరుతో విద్యమూ పట్నాయక్ జరుపవలసిందని స్వాములవారు హితవు చెప్పారు. శ్రీ చావలి సూర్యనారాయణ వందనసమర్పణచేశారు.

వేద పండితులచే వేద మంత్రోచ్చారణ మధ్య 14వ తేదీ మధ్యాహ్నానికి శతచండీ హోమం ముగిసింది. శ్రీ శృంగేరీస్వాములవారి సమక్షములో చమక పఠనం మధ్య పూర్ణాహుతి జరిగింది. హోమములో పట్టువస్త్రాలు, బంగారు, వెండి వాసములు చేశారు. 5 వేలమంది భక్తులు హాజరయ్యారు. ఈ ప్రాంతాలలో శతచండీ హోమము జరగడం ఇదే ప్రథమం.

కాకినాడలో గీతోపన్యాసములు

కాకినాడ, ఫిబ్రవరి 15 :

శ్రీ కర్రా సూర్యనారాయణగారు స్థానిక దివ్యజ్ఞాన సమాజంలో ఈ నెల 6వ తేదీ ఆగస్టు 10వ తేదీ వరకు గీతోపన్యాసములు చేశారు. వీరు తమ ప్రసంగంలో అణుశక్తిని ఎదిరించగల శక్తి ఆత్మజ్ఞానమేనని ప్రస్తుతం మతమునందు, మనవువలంబింపబడుచున్న నిజ్ఞ ఉపదేశాలు, శక్తివంతమైన కార్యకారణత్వము పట్టిగాని, మానవుని గౌరవము దక్కదని ఆత్మజ్ఞానియొక్క శక్తియే నిజమైన శక్తి. అట్టి శక్తియే ప్రపంచములో సుఖ శాంతుల ప్రతిష్ఠింపగలదని విజ్ఞానమూ, పురుషుడు రెండును చేతులు కలుపుకుని నడువవలెనని, జీవియొడల విజ్ఞానము భయంకరమైన అవిధేయముగాను, మరలు శక్తిహీనమైన సూత్రముగాను పరిగణింపబడునని జీవిత యుద్ధమందు జయమొందుటకు గీతయొక్క కర్మమార్గమే శరణ్యమని చెప్పిరి. (స్వ.వి.)

గుడివాడలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

గుడివాడ, ఫిబ్రవరి 15 : త్యాగరాజ స్వామివారి ఆరాధనోత్సవములు శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆధ్వర్యములో స్థానిక శ్రీ వేణుగోపాల స్వామివారి దేవాలయంలో విధాన పరిషత్తు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారిచే 1వ ప్రారంభించగడి 8 వరకు అతి వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమములో ఎ.వి.ఆర్. (విజయవాడ) గాయకులు కుమారి శ్రీరంగం గోపాలక్కయ్య, శ్రీమతి ఎ.వి.ఆర్.ఎన్. వాణి జి.ఎస్.టి. శిష్యులు శ్రీ ఆర్. కృష్ణమాచార్యులు కాలక్కోడ్ రామనారాయణయ్యర్, నేదునూరి కృష్ణమూర్తి పంతులు, భారతప్రభుత్వ అవార్డు పొందిన శ్రీ కర్నాటి, ఎల్. సుబ్రహ్మణ్యం, ద్వారం వెంకటస్వామినాయుడుగారి పుత్రులు సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం తాయారు స్త్రీవాద్యబృందములో శ్రీ పద్మావతి పంచరంగరాజు తిరుపతి పద్మావతి పుల్లాటి వెంకటేశ్వరరావు, దుండగూడి రామసూర్యారావు మొదలగువారు పాల్గొన్నారు. కృష్ణ విగ్రహమును, శ్రీమతి ఎ.వి.ఆర్.ఎన్. వాణిగారి శ్రీమతి మంగతాయారును సత్కరించి విగ్రహాన్ని బహూకరించారు. కుమారి లక్ష్మి, శారద, నలోలనిగ్నాచే భరతనాట్య ప్రదర్శన, పితూరి సుదర్శనంగారచే హరికథా కాలక్షేపము జరుగుచున్నవి. కార్యక్రమ నిర్వహణ రామారావు అయ్యాళి వంటగుడులలో గుళిలు మంగిసినవి.

ఆంధ్రప్రదేశ్ 4వ రైతు మహాసభ

ఈ 23 న తాడేపల్లిగూడెం వద్ద ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14 : ఆంధ్రప్రదేశ్ నాలుగవ కిసాన్ సమ్మేళనం ఈ నెల 23,24,25 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె.వి. కృష్ణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ భూపతిరాజు రామమూర్తి అధ్యక్షుడున ఈ 12వ తేదీన అభ్యుదయ సంఘం ఒకటి ఏర్పాటు అయిందని, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ ఎదురుగా నిమిడి ఎకరాల భూమిలో "రైతునగర్" నిర్మించటం జరుగుతున్నదనీ ఆ ప్రకటన పేర్కొన్నది.

మహాసభకు సుమారు 2 వేలమంది ప్రతినిధులు, ఆహ్వానితులు హాజరుకావచ్చునని అనుకుంటున్నారు. శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం (ప్రజాపార్టీ), గెడ్డం సన్యాసిరావు (సర్వోదయనాయకుడు), హాజరవుతారు. ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి. రిపబ్లికన్ పార్టీలకు, ప్రముఖ వ్యక్తులకు ప్రత్యేక ఆహ్వానాలు పంపటం జరిగింది.

శ్రీరామవిలాస సభ వార్షికోత్సవం

శ్రీరామ విలాస సభ 32వ వార్షికోత్సవం స్థానిక సబ్ జడ్జి శ్రీ ఆర్. నరేశన్ అధ్యక్షతను శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయములో జరిగింది. కార్యదర్శి శ్రీ జి.ఎస్.ఆర్. అంజనేయులు వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సంస్థ అధ్యక్షులు శ్రీ టి.ఎస్ ప్రసాదరావు. సభ ఆశయములను దాని అభివృద్ధిని గురించి వివరీకరించారు. శ్రీ మాచిరాజు వెంకటకృష్ణశర్మ 'కళ' అను శబ్దమును నిర్వచించి, కళయొక్క ఔచిత్యాన్ని వివరీకరించారు. శ్రీ టి.ఎల్. నారాయణ ప్రార్థనచేసారు. డాక్టర్ కె.ఎస్.ఎస్. మూర్తి వందనసమర్పణతో సభ ముగిసింది. (స్వ.వి.)

రాజమండ్రి పౌరులలో 52 గాలన్ల సారా పట్టివేత

రాజమండ్రి, ఫిబ్రవరి 14 : ప్రొహిబిషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ జె. రామారావు తమ సిబ్బందితో ఇటీవల కడియంలోడ్, పుష్కర్ క్షేత్రం, శ్రీరామపురంపై దాడిచేసి ఏడు సైకిళ్ళవారిని 52 గాలన్ల సారాను పట్టుకొన్నారు. ఈ సందర్భంలో ఐదుగురిని అరెస్టు చేశారు. (స్వ. వి.)

కవిరాజు వర్ధంతిసభ

తెనాలి, ఫిబ్రవరి 14 : తెనాలితాలూకా చేటపాలెం గ్రామంలో ఇటీవల విన్నల కవిరాజ త్రిపురనేని రామస్వామి 23వ వర్ధంతి సభ శ్రీ కొత్త సత్యనారాయణచౌదరి అధ్యక్షతను జరిగినది. సర్వశ్రీ గోపరాజులపాలం, ఎం.వి. బ్రహ్మం. కొడాలి సత్యనారాయణ, అల్లోట రత్నకవి మొదలగువారు శ్రీ కవిరాజు కవితా విశిష్టతనుగూర్చి మాట్లాడారు.

ఖానా, ఫిబ్రవరి 15 : నియోజకవర్గాల నిర్మాణక సంఘం, ఉత్తర బొంబాయి నియోజకవర్గాన్ని, ఉల్హాస్ బొంబాయి, — వాయవ్య బొంబాయి నియోజకవర్గాలుగా విభజించినట్లు, మహారాష్ట్ర ప్రభుత్వ గజెట్ లోని ప్రకటన తెలుపుతున్నది.

శ్రీశైల దేవాలయ జీర్ణోద్ధరణ సంఘ సమావేశం

ఫిబ్రవరి 19 న ఏర్పాటు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : శ్రీశైలం శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి దేవస్థాన జీర్ణోద్ధరణసంఘ కార్యవర్గంవారు శ్రీశైలంలో ఫిబ్రవరి 19 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షతన సమావేశమై యింతవరకు జరిగిన జీర్ణోద్ధరణ కార్యక్రమాన్ని గురించి పరిశీలిస్తారు. ఈ సమావేశానికి దేవాదాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ జి. నారాయణచెట్టి, ధర్మకర్తల సంఘాధ్యక్షుడు శ్రీ పైడి లక్ష్మయ్య హాజరవుతారు.

ఈ సమావేశంలో శివాజీ గోపురం, భ్రమరాంబాదేవి ఆలయ గోపురం నిర్మాణాల విషయమై నిర్ణయం చేస్తారు. సింహమండప నిర్మాణం విషయంగూడ నిర్ణయిస్తారు.

"ఆంధ్రపత్రిక"ద్వారా భక్తులు సమర్పించిన లక్షా 21 వేల రూపాయలతో శివాజీ గోపురంద గ్గిర శంకరమందిరాన్ని కాలక్షేపాల నిమిత్తం నిర్మించే విషయంగూడ నిర్ణయిస్తారు.

శ్రీశైలం యాత్రికులకు వసతులు

మార్కాపురం ఫిబ్రవరి 16 : మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలక్షేత్రంలో యాత్రికులకు వసతులు, రాకపోకల సౌకర్యములకు కావలసిన ఏర్పాట్లు చురుకుగా సాగుచున్నవి. దేవస్థాన, క్షేత్రంలోను ఇతర క్షేత్రములలోను శాశ్వత ఏర్పాట్లకు తోడు తాత్కాలిక వసతులు పెద్ద ఎత్తున చేస్తున్నారు. దేవస్థాన ఎస్టేట్ ఆఫీసరు శ్రీ పి. సీతారామయ్యగారు స్వయంగాఅజ మాయిషీ చేస్తున్నారు. రెవెన్యూ సిబ్బందికూడా ఈ కార్యక్రమంలో పిమగ్నులవుతున్నారు. శివరాత్రినాటికి టెలిఫోన్ వసతులుకూడా కలుగచేస్తున్నారు. (స్వ. వి)

పంజాబ్ మంత్రివర్గంలో సామరస్య సాధన

దర్బారాసింగ్‌తో స్వరణ్‌సింగ్ మంతనాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : పంజాబ్ అంతరంగికశాఖామంత్రి శ్రీ దర్బారా సింగ్‌కు, ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్‌కు మధ్య నెలకొన్న తత్వాన్ని సాధించేందుకుగాను కేంద్ర విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మొన్నరాత్రి ఇక్కడ శ్రీ దర్బారాసింగ్‌తో మంతనాలు జరిపారు.

శ్రీ రామ్‌కిషన్, శ్రీ దర్బారాసింగ్‌లు విన్న ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుని వేళ్ళరుగా కలుసుకొని రాష్ట్రంలోని పార్టీ విభేదాలను గురించి చర్చించారు. రెండు మూడురోజుల తర్వాత వారు తిరిగి కాంగ్రెస్ అధ్యక్షునితో సమావేశం కావచ్చును.

పార్లమెంటు కార్యక్రమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, నేటి ఉదయం పార్లమెంటులోని ప్రతిపక్షాల నాయకులను కలుసుకొని, వర్తమాన సమావేశం కార్యక్రమంపై చర్చలు జరిపారు.

ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలు తెలుసుకొని, ఆ అభిప్రాయాలకు సాధ్యమైనంత వరకూ తావుకల్పించేందుకు ప్రయత్నిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది.

అమోనియా అమ్మకం: రూ125వేలు కైంకర్యం

తెనాలి ఎరువుల డిపోలో సంఘటన

(స్వకీయ విలేఖరి)

తెనాలి, ఫిబ్రవరి 16 : తెనాలి ఎరువుల డిపోలోని లక్షా 25 వేల రూపాయల విలువగల 2 వేల అమోనియా బస్తాలను డిపో అధికారి ఒకరు విక్రయించి, ఆ మొత్తాన్ని కార్యాలయంలో జమకట్టలేదని తెలుస్తున్నది.

ఆ అధికారి ఆ సొమ్ము దుర్వినియోగం చేసినట్లు తెలుస్తోంది. ప్రతి విత్తనాలు విక్రయించడంద్వారా వసూలైన మరి 15 వేల రూపాయలుకూడా దుర్వినియోగం జరిగినట్లు అరోపించబడినది.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ (నెల్లూరు) శ్రీ బి. నరసింహమూర్తి, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ (హైదరాబాద్) శ్రీ అన్నారీగారలు ఈ వ్యవహారం దర్యాప్తు చేస్తున్నారు. అధికారులలో కొందరికికూడా ఈ వ్యవహారంలో సంబంధం ఉన్నట్లు ఆరోపించబడుతున్నది.

ఈ సంఘటన నట్టణంలో తీవ్ర సంచలనం కలిగించింది. అధికారిని సస్పెన్షన్‌లో పెట్టినట్లు తెలుస్తున్నది.

పశ్చిమ జర్మనీ దౌత్యోద్యోగి రష్యానుంచి బహిష్కారం

మాస్కో, ఫిబ్రవరి 16 : పశ్చిమజర్మనీకి చెందిన ఒక దౌత్య ప్రతినిధిని రష్యా బహిష్కరించిందనీ,ఇద్దరు పశ్చిమజర్మనీ పత్రికా ప్రతినిధులను తమ దేశంనుంచి ఉపసంహరించవలసినదిగా కోరిందనీ ఇక్కడి బాన్ రాయబార కార్యాలయం ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	80—113
5. కందులు	75— 85
6. ఎర్రకందులు (విప్పవి)	70— 74
7. పెసలు	82— 87
8. మినుములు	78— 81
9. లంకలు	
10. శనగలు	118—124
11. ఉలవలు	67—68
12. బెల్లము	35—45
13. మిర్చి	160—300
14. చింతపండు	90—150
15. ఉల్లిగడ్డ	18—23.50
16. గోధుమలు	125—130
17. ఎర్ర గోధుమలు	118—120
18. మక్క గోధుమల	118—120
19. కుసుమలు	88— 92
20. నువ్వులు	160—180
21. ఇతాతి పలుకుపిన్నది	134—135
22. ఇలాతిపలుకు పెద్దది	164—188
23. ఆముదాలు	108—110
24. ప్రతి గింజలు	65—66
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	107—108
27. చిన్న కంది పప్పు	94—96
28. మినపప్పు	100—103
29. పెసరపప్పు	115—119
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	85—87
32. లంకపప్పు	
33. ధనియాలు	125—240
34. ఇలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : పమిద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్దియాంబర్ బజార్, హైదరాబాద్, పోస్ట్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 365—00
2. వెండి 10 గ్రాములు	రు. 3—70

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 16 :

వెండి కిలోగ్రాం	రు. 368—00
వెండి విలరధర 10 గ్రాములు	రు. 3—75

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100వి గ్రాములు రెడి	రు. 234—00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాములు కొడ్డె పడాణి	రు. 132—00

ఆముదం

100 కిలో గ్రాములు తిరువణ్ణామలై	రు. 276—00

కొబ్బరినూనె

క్విలన్ ఎం. ఎస్	రు. 85—50
జిలోన్	రు. 85—00
రాజా	రు. 85—00

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 38—50

ధాన్యం "లెవీ"

రాష్ట్ర స్వతంత్ర పార్టీ వ్యతిరేకత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 16: రాష్ట్రంలో ఆహారధాన్యాలపై నిర్బంధలెవీ, సేకరణ తక్షణం ఉపసంహరించాలని శాసనసభ స్వతంత్ర పార్టీ నేటి ఇక్కడి సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ధాన్యంలెవీ, సేకరణ ఉత్తర్వులు "జన కంటకరంగాను, వివక్షతచూపేవిగాను" ఉన్నవని సమావేశం అభివర్ణించింది.

సమావేశానికి శ్రీ జి. లచ్చన్న అధ్యక్షత వహించారు.

ధాన్యంలెవీ మూలంగా క్షామపీడితజిల్లాలలో ప్రజల ఇబ్బందులు ఎక్కువ అవటమే కాక, ధాన్యం ధరలు పెరిగినవని సమావేశం విమర్శించింది.

కోరతజిల్లాలలో పరసరి రైతులనుంచి, మిగులు జిల్లాలలో మిల్లర్లనుంచి ధాన్యం సేకరించే విధానం వివక్షతచూపేదిగా ఉన్నదని కూడా పేర్కొన్నది.

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, స్వతంత్రపార్టీ నాయకులు శ్రీయుతులు వి. పి. మీనన్, సర్దార్ ఉదమ్‌సింగ్ నగోకె, అణుశక్తి సంఘం అధ్యక్షుడు డా. హెచ్. జె. భాభా మరణించినందుకు శాసనసభ స్వతంత్ర పార్టీ ప్రగాఢ సంతాపం ప్రకటించింది.

రష్యా రచయితలకు జైలుశిక్ష

పాశ్చాత్య కమ్యూనిస్టుల నిరసన

లండన్, ఫిబ్రవరి 15 : సోవియట్ రచయితలు ఆండ్రీ సిన్యావ్‌స్కీ, యూరీ డేనియల్‌లకు శిక్షవిధించినందుకు పాశ్చాత్యదేశాలలోని కమ్యూనిస్టులు నిరసన తెలిపారు.

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జాన్ గాలన్ ఒక ప్రకటన చేస్తూ, ఆ రచయితల పుస్తకాలంటే, రష్యా లేదు కొన్నవర్య, రష్యాకు ఎక్కువ అపకారం కలుగజేసినదని అన్నారు. రచయితల విషయంలో న్యాయం జరుగలేదని చెప్పారు.

ఫిన్లాండ్ రచయిత పెట్రీ సారికోస్కీ కూడా ఒక ప్రకటన చేస్తూ రచయితలపై జరిగిన విచారణ పోలియట్ వ్యతిరేక ప్రచారానికి దోహదకారి అయిన దన్నారు.

---:o:---

నాగా నాయకులతో చర్చల మందకొడితనం

రాజ్యసభలో శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: విద్రోహ నాగా నాయకులతో శాంతి చర్చలలో, చెప్పుకోదగిన అభివృద్ధి యింతవరకు కనిపించలేదని నేడు రాజ్యసభలో శ్రీ సీతారామ్ జైపూరియా ప్రశ్నకు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానంగా తెలియజేశారు. చర్చలు కొనసాగుతున్నందున ప్రభుత్వం శాంతియుత పరిష్కారం వాంఛిస్తున్నందున కాల్పుల విరమణ గడువును ఏప్రిల్ 15 వరకు పొడిగించటం జరిగిందని వారు పేర్కొన్నారు.

ప్రధానమంత్రితో చర్చలు

కోహిమా, ఫిబ్రవరి 15: ఫిబ్రవరి 18, 19 తేదీలలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలు జరిపే నిమిత్తం అయిదుగురు సభ్యులు గల అజ్ఞాత నాగా ప్రతినిధి వర్గం ఒకటి రేపు న్యూఢిల్లీకి బయలుదేరుతున్నది.

క్రీడారంగం

మెల్బోర్న్ టెస్ట్ డ్రా

మెల్బోర్న్, ఫిబ్రవరి 16 : ఆస్ట్రేలియా, ఇంగ్లండు మధ్య ఇక్కడి జరుగుచున్న ఆఖరి క్రికెట్ టెస్టు మ్యాచ్ నేడు డ్రాతో ముగిసింది.

ఇంతవరకు జరిగిన అయిదు టెస్టులలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లు చెరి ఒకదానిని గెల్చుకున్నాయి. మిగిలిన మూడు డ్రా అయినాయి.

అయిదవ టెస్టు స్కోరు వివరాలు : ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్—9 వికెట్లకు 485 పరుగులు (డిక్సీర్). ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్—ఎనిమిది పరుగులకు 543 పరుగులు, ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్—మూడు వికెట్లకు 34 పరుగులు (బాయ్‌కట్ 1, బార్బర్—20, ఎడ్రిక—3, బారింగ్టన్—8.)

ఆస్ట్రేలియా జట్టులో కౌపర్ ఒక్కడే 307 పరుగులను సాధించాడు. ఆ తర్వాత ఎక్కువ పరుగులను లారీ (108), వాట్సన్ (60) తీశారు.

ఫుట్‌బాల్‌లో మద్రాసుపై బెంగాల్ విజయం

క్విలన్, ఫిబ్రవరి 16 : సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలో బెంగాల్ జట్టు నిన్న మద్రాసు జట్టును 5—0 గోలులతో వోడించి సెమీఫైనల్స్‌కు చేరుకొన్నది.

పాలకొండ తాలూకాలో ధాన్యంలెవీ సేకరణ

మిలర్లద్వారా జరిపించాలని విజ్ఞప్తి

పాలకొండ, ఫిబ్రవరి 16 : శ్రీకాకుళం జిల్లాపాలకొండ తాలూకానీలాసగరంగ్రామంలో ఈనెల ఆరవతేదీన ఉణుకూరు నియోజకవర్గ శాసనసభ్యులయిన శ్రీ పాలవలస సంగం నాయుడుగారి అధ్యక్షతను పాలకొండతాలూకా రైతులు, కాంగ్రెసు నాయకులు, రైతు ప్రముఖులు, యితర ప్రజానీకము, సుమారు పదివేలమంది ప్రజలు సమావేశమై లూప సంవత్సరము ప్రభుత్వమువారు లూప జిల్లాలో అనుసరించుచున్న లెవీ ధాన్యసేకరణవిధానమును గూర్చి చర్చించారు.

ఈ సంవత్సరము వర్షాభావమువల్లను, నాగావళినదిలో నీటిప్రవాహము తగ్గి, కాలువలలో సరిగా నీరు ప్రవహించనందున లూప తాలూకాలో పరిసంట దెబ్బతిని రైతులు వ్యవసాయపు పనులు పగ్గైరా అవసరములకే చాలవని పంటలు పండిన లూప తరుణములో ప్రభుత్వ ధాన్యసేకరణ విధానం రైతులను మిక్కిలి కష్టదాయకమైనదనుచు యురుగు, సారుగు జిల్లాలలోవలెనే మిల్లర్లద్వారా ధాన్యసేకరణజరిపించాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించారు. ప్రస్తుతపు ప్రభుత్వ లెవీ విధానముపై అసమ్మతి తెలిపే లూప తీర్మానము హైదరాబాదులో జరుగబోయే కంట్రాక్టర్ల సమావేశములకు సంబంధించి 15, 16 తేదీలలో జరుగబోయే కాంగ్రెసుపార్టీ సమావేశంలో ముఖ్యమంత్రిగారికి, ఆహారమంత్రిగారికి శ్రీ పాలవలస సంగంనాయుడుగారు స్వయముగా అందజేయుటకు తీర్మానించారు.

---:o:---

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : జనాభా పెరుగుదల నిరోధానికి, రోగ నివారణకు ఏకకాలంలో ఉద్యమం కొనసాగించాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు అన్నారు.

సరిహద్దు జిల్లాలలో సేకరించిన ధాన్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ఆదిలాబాద్, నిజామాబాద్,మహబూబ్‌నగర్,నెల్లూర్, అనంతపురం మొదలైన 9 సరిహద్దు జిల్లాలలో ఇంతవరకు దిగువ పేర్కొన్న విధంగా ధాన్యం, బియ్యం సేకరణ జరిగినదని నిన్న కలెక్టర్ల సమావేశంలో వెల్లడైనది.

ఆదిలాబాద్‌జిల్లాలో ధాన్యం లెవీ లక్ష్యం 4.5 వేల టన్నులు, బియ్యం లెవీ లక్ష్యం 3.8 వేల టన్నులు కాగా 2.7 వేల టన్నుల ధాన్యం, 1.6 వేల టన్నుల బియ్యం సేకరించబడ్డాయి.

మెదకులో17.8 వేల టన్నుల ధాన్యానికి, 12 వేల టన్నుల బియ్యానికి 4.8 వేల టన్నుల ధాన్యం, 3.2 వేల టన్నుల బియ్యం సేకరణ జరిగింది.

మహబూబ్‌నగర్‌లో 14.5 వేల టన్నుల ధాన్యానికి,5.5 వేల టన్నులు,9.5 వేలటన్నుల బియ్యానికి 3.5 వేల టన్నులు సేకరించబడ్డాయి.

శ్రీకాకుళంజిల్లాలో 45 వేల టన్నుల ధాన్యానికి 550 టన్నులు, 30 వేల టన్నుల బియ్యానికి 370 టన్నులు, నెల్లూరుజిల్లాలో 50 వేల టన్నుల ధాన్యానికి నాలుగువేలటన్నులు 35 వేల టన్నుల బియ్యానికి 2.7 వేల టన్నులు, చిత్తూరులో 7.4 వేల టన్నుల ధాన్యానికి 43 టన్నులు, 5 వేల టన్నుల బియ్యానికి 27 టన్నులు, కర్నూలుజిల్లాలో 27 వేల టన్నుల ధాన్యానికి 2.9 వేల టన్నులు, 17 వేల టన్నుల బియ్యానికి 1.9 వేలటన్నుల సేకరించడం జరిగింది.

అనంతపురంజిల్లాలో 3.8 వేల టన్నుల ధాన్యానికి 9 టన్నులు, 2.5 వేల టన్నుల బియ్యానికి 60 టన్నులు సేకరించబడ్డాయి.

ఈ జిల్లాలలో మొదటి వంట రాలుబడి ఈ క్రింది విధంగా ఉన్నదని అంచనావేశారు. ఆదిలాబాద్—45 వేల టన్నులు. నిజామాబాద్ 225 వేల టన్నులు—మెదకు—2,00,000 మహబూబ్‌నగర్—112.5 వేల టన్నులు శ్రీకాకుళం —29,10,000 టన్నులు, నెల్లూరు—3,00,000, చిత్తూరు—24,000, కర్నూలు—1,05,000,అనంతపురం—18,000 టన్నులు.



* * ఆకాశవాణి * *

శుక్రవారం; ఫిబ్రవరి 18

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ : 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 రవీంద్రగేయం 7.20గాంధిమార్గము 7.45 శహనాయ్ 8.15 సంకీర్తనం 8.30 వీణువు.

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 2.01 చిత్ర సంగీత్ 2.20 గంగూబాయ్ హంబల్.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 ఎమ్. సుదంతం 5.50 పద్యపఠనం 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 జయభేరి 7.45 సంగీత కచేరి 9.30 సాహిత్య సందిని 9.45 బి ఎబి 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప : 333 మీ

విశాఖపట్టణం : 322.6 మీ

సా : 5.30 నుండి రా : 9.30 వరకు

(89.42 మీ)

ఉ : 6.30 ఎ ఎబి 8.00 ఎ ఎబి

మ : 12.30 ఎ ఎబి 2.10 గానమధు

సా : 5.30 ఎ ఎబి 7.15 ఎ ఎబి 9.30 ఎ ఎబి 9.45 "శివరాత్రి మహాత్మ్యం" 10.30 ఎ ఎబి 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ : 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 వాద్య సంగీతం 7.20 గాంధిమార్గము 7.45 శిక్షుత్రి 8.30 హైదరాబాదీ ఎబి.

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 పద్యపఠనం 6.05 వాద్య బృందం 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దీక్ష 7.30 జయభేరి 7.45 పయోలిన్ 9.30 సాహిత్య సందిని 9.45 "శివరాత్రి మహాత్మ్యం" 10.35 జనగణమన.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.05